ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
గురువారం 9 మే 2024

కలికిరి బహిరంగ సభలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

మాట్లాడుతున్న నారా లోకేశ్

కలికిరి ప్రజాగళం బహిరంగ సభకు హాజరైన జనం





ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

వైసీపీది మాఫియా పాలన

- ఇసుక మాఫియాతోనే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది
- 39 మంది చనిపోయారు.. 26 గ్రామాలు దెబ్బతిన్నాయి
- ఇది తెలిసి ఆందోళన చెందా..
- రాయలసీమలో ప్రాజెక్టులు లేవు.. పరిశ్రమలు లేవు
- రాయలసీమ అభివృద్ధే బీజేపీ లక్ష్యం
- కలికిరి బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ
- మిషన్ రాయలసీమతో ప్రజల కష్టాలు తీరుస్తాం : నారా లోకేశ్

రాయచోటి/పీలేరు/కలికిరి, మే 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజలు ఎంతో ఆశలు, ఆకాంక్షలతో వైసీపీకి అధికారం ఇచ్చారు. అయితే వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. రాష్ట్రంలో మాఫియా పాలన నడుస్తోంది. ఈ మాఫియాకు ప్రభుత్వ మద్దతు ఉంది. మంత్రులు రౌడీయిజం, గూండాయిజం చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడితే మాఫియాకు గట్టిగానే బుద్ధి చెప్తుంది. ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 39 మంది ప్రాణాలు పోయాయి. 26 గ్రామాలు దెబ్బతిన్నాయి. ఈ సంఘటన చూసి ఆందోళన చెందాను. అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవేదన చెందారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పీలేరు నియోజకవర్గం కలికిరిలోని నల్లారివాండ్లపల్లె వద్ద బుధవారం సాయంత్రం ప్రజాగళం పేరుతో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేవు, పరిశ్రమలు కూడా లేక పోవడంతో యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలు, విదేశాలకు వెళ్తున్నారన్నారు. రాయలసీమలో ఖనిజాలు, గనులు ఉన్నాయి, ఇక్కడ ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి పర్యాటకరంగానికి కూడా ఇక్కడ ఎంతో అవకాశాలు ఉన్నాయన్నారు. కష్టపడి పనిచేసే రైతులు, తెలివైన యువతీ యువకులు ఇక్కడ ఉన్నారన్నారు. రాయలసీమ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. ఈ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే రాయలసీమ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే కడప-బెంగళూరు రైల్వేలైన్‌ను ఆమోదించామని, నంద్యాల-ఎర్రగుంట్ల రైల్వే పనులు పూర్తయ్యాయని అన్నారు. కడప విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోనూ బుల్లెట్ ట్రైన్లు నడుపుతామని, ఆంధ్రలో కూడా నడుపుతామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

అరటి ప్రాసెసింగ్ యూనిట్‌తో ఎంతో మేలు

పులివెందులలో ఏర్పాటు చేసిన అరటి ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రాయలసీమ ప్రాంతంలోని వేలాది మంది ఉద్యాన రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అరటి తరహాలోనే టమోటా క్లస్టర్ ఏర్పాటు చేస్తామని, దీనివల్ల రాయలసీమలో ఎక్కువగా సాగయ్యే టమోటా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను పెద్దఎత్తున ప్రోత్సహించడమే కాకుండా.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇవన్నీ జరగాలంటే.. రాయలసీమలోని అన్ని పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలలో ఎన్డీయే కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తన మిత్రుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రస్తావించారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల్లోని కూటమి ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

'మిషన్ రాయలసీమ'తో ప్రజల కష్టాలు తీరుస్తాం

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

అధినేత చంద్రబాబు స్వప్నమైన వికసిత్ రాయలసీమను సాకారం చేసుకునేందుకు ఆయన మిషన్ రాయలసీమ పథకాన్ని రూపొందించుకున్నారని, దాని ఆచరణకు సహకరించాలని ప్రధాని నరేంద్రమోదీని లోకేశ్ కోరారు. మిషన్ రాయలసీమతో సీమ వాసుల కష్టాలు తీరుస్తామని తెలిపారు. కొంత మంది ఫ్యాక్షనిస్టులు సీమ గడ్డపై రక్తం పారిస్తే, చంద్రబాబు నీళ్లు పారించారని తెలిపారు. తాను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించానని, 10 లక్షల పంట కుంటలు తవ్వించానని, వేలాది గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించానని అన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఎక్కువ కాలం సాగిన తన పాదయాత్ర ద్వారా ఇక్కడి ప్రజల కష్టాలను స్వయంగా చూశానని, సీమలోని సమస్యలు తీర్చడానికి 'మిషన్ రాయలసీమ'ను రూపొందించామన్నారు.

జగన్ సీమ బిడ్డ కాదని, సీమకు క్యాన్సర్ గడ్డలా తయారయ్యారని, ఆయన పాలనలో రాయలసీమ 30 ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. అన్నమయ్య బాధితులకు కనీసం ఇళ్లు కూడా కట్టించలేని చెత్త ప్రభుత్వం జగన్‌దన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి రెండుసార్లు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు అక్కడ ఒక్క ఇటుక కూడా పెట్టలేదన్నారు. వికసిత భారత్ నరేంద్ర మోదీ లక్ష్యమైతే, వికసిత రాయలసీమ చంద్రబాబు స్వప్నమని, అందుకే ఆయన అనంతపురం జిల్లాలో కియా కార్ల పంట పండించారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఫ్యాక్స్‌కాన్, డిక్సన్, టీసీఎల్, సెల్‌కాన్ వంటి అనేక సంస్థలను తెచ్చి ఎలక్ట్రానిక్స్ హబ్‌లా తీర్చిదిద్దారన్నారు. కర్నూలుకు ఎయిర్‌పోర్టు, సోలార్ ఎనర్జీ ప్రాజెక్టు, జైన్ ఇరిగేషన్, మెగా సీడ్ పార్క్ లాంటి ఎన్నో సంస్థలు తెచ్చామన్నారు. రాయలసీమలోని ప్రతి గడపకూ కొళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించాలన్న ఆశయంతో రూ.22వేల కోట్లతో చంద్రబాబు వాటర్ గ్రిడ్ పథకాన్ని రూపొందించారన్నారు. మహోన్నతమైన ఆ పథకాన్నీ జగన్ పక్కన పెట్టేశారన్నారు. పౌరుషాల గడ్డ, రతనాల సీమ అయిన రాయలసీమ వాసులకు నీరందిస్తే బంగారం పండిస్తారని నమ్మిన చంద్రబాబు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేశారని, రాయలసీమకు వరదాయిని లాంటి ఆ పథకాన్నీ జగన్ చంపేశాడని, చంద్రబాబు ఆ పథకానికి ఇచ్చిన ప్రోత్సాహకాలన్నీ జగన్ రద్దు చేశారని అన్నారు. 'ప్రజాగళం' సభలో నారా లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీపై పొగడ్తల వర్షం కురిపించారు. ఆయన స్వతంత్ర భారతావనిలో ఇంత వరకు ఎన్నడూ కని, వినని అత్యంత శక్తివంతమైన నాయకుడని, ఆయన నేతృత్వంలో దేశం శక్తివంతంగా తయారైందని అన్నారు. ఆయన నడకలో ధైర్యం, ఆయన మాటలో భరోసా ఉంటాయన్నారు. తాను మోదీ నుంచి రెండు విషయాలు నేర్చుకున్నానని, మొదటిది తల్లి హీరా బెన్‌ను గౌరవించడం కాగా రెండవది దేశాన్ని ప్రేమించడం అన్నారు. దేశంతో పాటు ప్రపంచంలోని ఏ మూలకు వెళ్లినా 'నరేంద్ర మోదీ, గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్' అంటూ ప్రశంసిస్తున్నారని లోకేశ్ అన్నారు.

కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వరప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, కడప పార్లమెంటు అభ్యర్థి భూపేష్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగోతు రమేశ్‌నాయుడు, బీజేపీ జిల్లా నాయకులు సాయి లోకేశ్‌తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు.



కలికిరిలో నిర్వహించిన ప్రజాగళం వేదికపై ప్రధాని మోదీతో కలిసి టీడీపీ, బీజేపీ, జనసేన నేతల సంఘీభావం

మీ బిడ్డను గెలిపించండి.. జీవితం అంకితం చేస్తా

- వైఎస్ వారసుడని జగన్ చెప్పుకోవడం తగదు
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



వేంపల్లెలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

పులివెందుల/వేంపల్లె/ వేముల, మే 8: వేంపల్లె, మే 8: న్యాయం, ధర్మం గెలవాలనే ఉద్దేశ్యంతో కడప ఎంపీగా పోటీ చేశాను.. కొంగు చాచి వేడుకుంటున్న మీ బిడ్డను గెలిపించండి.. మీ బలమవుతా, మీకు అండగా నిలబడతా.. కడప గడ్డకే జీవితం అంకితం చేస్తా.. నన్ను ఆశీర్వదించాలంటూ పీసీసీ చీఫ్, కడప ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం ఆమె పులివెందుల నియోజకవర్గంలో మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె సునీత, పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి, వివేకానందరెడ్డిలు రామలక్ష్మణులన్నారు. వివేకానందరెడ్డి హత్యకు గురైతే న్యాయం కోసం ఆడబిడ్డలం మేము పోరాటం సాగిస్తున్నామని... సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం వివేకాను హత్య చేశాడని సీబీఐ చెబుతున్న అవినాష్‌రెడ్డిని కాపాడేందుకు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు.

వైఎస్ జగన్ పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని చెప్పాడు.. రూ.2500 కోట్లతో మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్నాడు. గండికోట విస్తరణ అన్నాడు. కేసీ కెనాల్, హంద్రీనీవా పనులన్నాడు.. ఐదేళ్లలో పట్టెడు మట్టి అయినా ఎత్తించలేదని షర్మిల ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంతో 54 ప్రాజెక్టులు చేపట్టారని, 12 పూర్తి చేయగా 42 ప్రాజెక్టులు అలాగే ఉండిపోయాయన్నారు. వైఎస్ వారసుడిగా జగన్ సీఎం అయితే ప్రాజెక్టులు పూర్తవుతాయని ప్రజలు నమ్మారు, నేను నమ్మాను, నవరత్నాల్లో జలయజ్ఞం పెట్టారు, కానీ పూర్తిగా విస్మరించారు. కన్నకొడుకుగా జగన్‌కు బాధ్యత లేదా అని ఆమె ప్రశ్నించారు.

ఉరుములు మెరుపులతో భారీ వర్షం

- ఈదురుగాలుల బీభత్సం
- చల్లబడిన వాతావరణం
- జిల్లావాసులకు కాస్త ఉపశమనం



పిడుగుపాటుతో చిన్నాయపల్లెలో మృతి చెందిన గొర్రెలు

కడప (ఎర్రముక్కపల్లె) మే 8 : జిల్లాలో ఉరుములు మెరుపులతో మంగళవారం పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ప్రధానంగా కడప, కమలాపురం, వల్లూరు, చెన్నూరు, సీకేదిన్నె, ఖాజీపేట, సిద్దవటం, బద్వేలు, బి.మఠం. కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, గోపవరం, అట్లూరు, మైదుకూరు జమ్మలమడుగు, పెద్దముడియం, రాజుపాళెం, ప్రొద్దుటూరు, చాపాడు, దువ్వూరు, ఎర్రగుంట్ల మండలాల్లో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. నెల రోజుల నుంచి తీవ్ర వడగాడ్పులతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షంతో ఉపశమనం లభించింది. భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో భారీ వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. అయితే ఈదురుగాలుల ప్రభావానికి కొన్ని చోట్ల అరటి చెట్లు నేలరాలడంతో నష్టం వాటిల్లింది. జిల్లాలో ప్రధానంగా కాశినాయన మండలంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించడంతో 163 హెక్టార్లలో అరటి పంట నేలకొరిగింది. పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లెలో పిడుగుపడి 9 గొర్రెలు మృతి చెందాయి.

రాజుపాలెంలో అత్యధిక వర్షపాతం

జిల్లాలో రాజుపాలెం మండలంలో 95.8 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదు అయ్యింది. కడప నగరంలో 80.2, కమలాపురం 54.6, వల్లూరు 70.4, చెన్నూరు 70.8, సీకేదిన్నె 60.4, ఖాజీపేట 43.6, సిద్దవటం 81.4, బద్వేలు 53.2, బి.మఠం 68.2 కాశినాయన 56.4, కలసపాడు 57.2, పోరుమామిళ్ల 78.4, బి.కోడూరు 73.8, గోపవరం 76.6, అట్లూరు 58.2, మైదుకూరు 44.6, జమ్మలమడుగు 70.4, పెద్దముడియం 50.2, ప్రొద్దుటూరు 63.6, చాపాడు 61, దువ్వూరు 78.2, ఎర్రగుంట్ల 50 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది.

పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

● శనివారం 5 గంటల నుంచి ప్రచారాలు బంద్ : కలెక్టర్

కడప(కలెక్టరేట్), మే 8: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎన్నికలకు సన్నద్ధత, ప్రవర్తనా నియమావళిపై రాజకీయపార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ రోజుకు 48 గంటల ముందే శనివారం సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల సంసిద్ధతకు సంబంధించి అన్ని పనులను 10వ తేదీ లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఓటింగ్ సమయంలో రాజకీయ పార్టీల ఏజెంట్లు కానీ, ఇతరులు ఈవీఎంలు డిస్ట్రబ్ చేసే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలతో పాటు రాజకీయ భవిష్యత్తును శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఓటర్లకు, పార్టీల ఏజెంట్లకు, పోలింగ్ సిబ్బందికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. సెల్‌ఫోన్లు భద్రపరిచే కౌంటర్లు ఉండవని, ఈ విషయాన్ని గుర్తెరిగి పోలింగ్ కేంద్రానికి మొబైల్ ఫోన్ తీసుకు రావద్దని తెలిపారు. కార్య క్రమంలో జిల్లా ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక్ష పర్యవేక్షకులు, కమిషనరు ప్రవీణ్‌చంద్, డీఆర్వో గంగాధర్‌గౌడ్‌తో కలిపి అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

11న కడపకు రాహుల్ గాంధీ రాక

కడప, మే 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ ఈనెల 11వ తేదీ శనివారం కడపకు రానున్నారు. కడప పార్లమెంట్ నుంచి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి పోటీ చేస్తోంది. ఇప్పటికే ఆమె ప్రచారం ముమ్మరం చేసింది. చివరి రోజు 11వ తేదీ షర్మిలకు మద్దతుగా కడపకు రానున్నారు. ఉదయం 10.30 గంటలకు కడప మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే సభకు రాహుల్‌గాంధీ హాజరు కానున్నారు. కడప జిల్లాలో ఇప్పటికే ఆయా పార్టీల అధినేతలు నారా చంద్రబాబునాయుడు, జగన్ ప్రచారం నిర్వహించారు. ప్రచారం ముగింపు రోజు రాహుల్ గాంధీ కడపలో అడుగుపెట్టడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్‌రెడ్డి పాత్ర, సీఎం జగన్ అవినాశ్‌రెడ్డిని కాపాడుతున్నారంటూ జగన్ సోదరి షర్మిల, వివేకా కూతురు సునీతలు ఎటాక్ చేస్తున్నారు. అయితే ఇపుడు కాంగ్రెస్ అధినేతే షర్మిల కోసం కడపకు వస్తుండడం వైసీపీని కలవరపాటుకు గురిచేస్తోంది.

వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారు

● రైతులు, కూలీలు, చేతివృత్తులు, ఉద్యోగులు, వ్యాపారులు, కాంట్రాక్టర్లు అందరిలో ఆందోళన ● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మే 8 : వైసీపీ అరాచక పాలనలో ప్రజలు విసిగిపోయారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి అన్నారు. బుధవారం కడప నగరంలో పలుచోట్ల ఎన్నికల ప్రచారం, అనంతరం రోడ్‌షో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలన అంతా ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. ప్రధానంగా విద్యారంగం సర్వనాశనం అయిందన్నారు. ఏపీలో రాజ్యాంగం అటకెక్కించి జగన్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రైవేటు విద్యారంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోవడం బాధాకరమన్నారు. పెన్షన్ రాలేదని ఓ వృద్ధుడు నిరసన చేస్తే అతనిపై కేసు పెట్టి లోపల వేయించిన చరిత్ర వైసీపీ పాలనలో జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, రీయింబర్స్‌మెంట్, కాలేజీ ప్రిన్సిపల్ బ్యాంకు అకౌంటులో జమ చేయకుండా అమ్మఒడి పేరుతో తల్లుల ఖాతాల్లో జమ చేయడం వల్ల ఆ డబ్బును వారు ఇతరత్రా వాటికి వాడుకుని సకాలంలో యాజమాన్యానికి చెల్లించలేకపోతున్నారన్నారు. ఫీజు కట్టలేదనే నెపంతో ఆ విద్యార్థులను ఆయా ప్రైవేటు స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు పరీక్షలు రాయనివ్వకుండా చేస్తున్నారని, దీనికంతటికీ కారణం వైసీపీ అసమర్థపాలన అన్నారు. గత ఐదేళ్లుగా ప్రైవేటు విద్యాసంస్థలే తీవ్ర సంక్షోభంలో పడినప్పటికీ సంబంధిత యాజమాన్యం సకాలంలో స్పందించకపోవడం వల్ల సమస్యలు మరింత జఠిలమయ్యాయన్నారు. చంద్రబాబునాయుడు విద్యారంగానికి పెద్దపీట వేసిన సంగతి తెలిసిందేనన్నారు.



కడప నగరంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన ప్రజలు

వ్యక్తిగత స్వార్థంతో పాలన సాగించే జగన్‌రెడ్డిని ఈ సార్వత్రిక ఎన్నికల్లో గద్దెదించేందుకు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ, జనసేన పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని, దీన్ని వైసీపీ భూతద్దంలో చూపుతూ ప్రజల ఓట్ల కోసం సరికొత్త డ్రామాలకు తెర లేపుతోందన్నారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమ అధినేత చంద్రబాబు బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళలకు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారన్నారు. అమ్మఒడి పథకం ఎంత మంది చదువుతున్నా వారందరికీ అందే విధంగా చూస్తామన్నారు. గాలేరు - నగరి, సుజల ప్రవంతి, సర్వరాయసాగర్ పూర్తి చేసి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరందిస్తామ న్నారు. నగరంలోని అన్ని రోడ్లు బాగు చేయించి, అలాగే కొత్తరోడ్లు కూడా వేస్తామన్నారు. అలాగే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి టీడీపీ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. లూటీ కోసమే రూ.13లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్‌రెడ్డి దివాళా తీయించారన్నారు. గత ఐదేళ్లుగా అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగమన దిశగా పయనిస్తోందన్నారు. సమాజంలో ఎటు చూసినా అభద్రతా, అశాంతి, హత్యలు ఆత్మహత్యలు కనిపిస్తున్నాయన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై 8 లక్షల భారం మోపారని ఆరోపించారు. ప్రజలకు పది రూపాయలు ఇచ్చి వంద కొట్టేస్తూ నవమోసాలు చేస్తున్నారన్నారు. పట్టభద్రుల నిరుద్యోగంలో 24 శాతంతో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలోనూ, 18 లోపు బాలికలపై జరుగుతున్న అత్యాచారల్లో రెండోస్థానంలో ఉందన్నారు. పోలవరం, నదుల అనుసంధానాన్ని గోదాట్లో ముంచేశారన్నారు. సంపద సృష్టి, ఉపాధి కల్పన కేంద్రమైన ప్రజా రాజధాని అమరావతిని జగన్‌రెడ్డి విధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించినట్లు తెలిపారు. నిరుద్యోగ భృతి, పండుగ కానుకలు వంటివి వందకు పైగా టీడీపీ సంక్షేమ కార్యక్రమాల రద్దు చేసి ప్రజలకు అన్యా యం చేశారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్టు పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్ ఎర్రచందనం రేషన్ బియ్యం మాఫియాతో రూ. 8లక్షల కోట్లు ప్రజా ధనాన్ని కొల్లగొట్టారన్నారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారన్నారు. 30వేల మంది ప్రాణాలు తీసి వారి భార్యల మాంగళ్యాలను మంటగలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహ నిర్మాణం పేరుతో పేదలను అప్పులపాలు చేశారని, ప్రశ్నించిన ప్రతిపక్షాలు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలను 600 మం దిని హత్య చేయించారన్నారు. బాబాయి వివేకానందరెడ్డి హంతకులను కాపాడతున్నారని ఆరోపించారు. స్థానిక సం స్థలకు కేంద్రమిచ్చిన 12వేలకోట్లు దారి మళ్లించి గ్రామ పట్టణ అభివృద్ధిని దెబ్బతీశారన్నారు. ఈ ఐదేళ్లవైసీపీ పాలనలో సామాన్యుల స్వేచ్ఛకు అవకాశం లేకుండాపయిందన్నారు. బిడ్డల భవిష్యత్తును తుంగలో తొక్కారన్నారు. ఈ విధ్వంస చర్యలను చక్కదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఈ ఎన్నికల రూపంలో ఒక్క అవకాశం మనముందుకు వచ్చిందన్నారు. సైకో పాలనను సాగనంపి స్వర్ణాంధ్రను నిర్మించుకోవడానికి ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ సూపర్‌సిక్స్ పేరుతో ఆరు హామీలను ప్రజల ముందు ఉంచిందన్నారు. జనసేన ప్రతిపాదించిన షణ్ముక వేదం అంశాలను కూడా మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆమోదించడం చాలా ప్రోత్సాహమిచ్చిందన్నారు. సూపర్ సిక్స్‌లో ప్రధానంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు 3వేల నిరుద్యోగ భృతి అందిస్తారన్నారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. ప్రతి మహిళకు నెలకు 1500 అందిస్తామని ప్రతి ఇంటికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ కొళాయి కనెక్షన్, పేదలు, సంపన్నులు చేసే దిశగా పబ్లిక్ ప్రైవేటు పీపుల్స్ పార్టనర్‌షిప్ పథకాలు అమలు చేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ పెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచుతామన్నారు. జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, శంకర్, మౌనిక, రహ్మతుల్లా, జయకుమార్, ఆరిఫుల్లా, బండి ప్రభాకర్, మన్సూర్, జావేద్, శివకొండారెడ్డి, జిలానీబాషా, ఖాసిం, సర్దార్, అర్జున్, బిట్ల శ్రీధర్, ఉస్మాన్, వల్లి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు హాజరయ్యారు.






రోడ్‌షోకు హాజరైన మైనారిటీ మహిళలు.. టీడీపీలో చేరిన మాజీ డిప్యూటీ మేయరు ఆరిఫుల్లా.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ శ్రేణులు.. నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్‌రెడ్డి

ధార్మికవేత్త, విద్యావేత్త శివశంకర్‌రెడ్డి కన్నుమూత



కడప (మారుతీనగర్), మే 8 : కడప నగర శివారులోని కందుల ఇంజినీరింగ్ కాలేజీ, ఇండియన్ బెరైటీస్ కం పెనీ లిమిటెడ్ వ్యవస్థాపకుడు శనివారపు శివశంకర్ రెడ్డి బుధవారం సాయంత్రం కన్నుమూసారు. తన స్వగృహం కోటిరెడ్డి సర్కిల్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. శివశంకర్‌రెడ్డి పలు ధార్మిక సేవా కార్యక్రమాలతో పాటు ఎంతోమందికి విద్యనందించారు. ఎన్నో ఆలయాలకు నిర్మాణానికి అవసర మైన మెటీరియల్ అందించి తోడ్పడ్డారు. ఆయన పులివెందుల నివాసి అయినా కడపలో వ్యాపారవేత్తగా రాణించారు. ఈయన కీర్తిశేషులు కందుల శివానందరె డ్డికి వరుసకు బావ. ఈయన అంత్యక్రియలు గురు వారం మధ్యాహ్నం 3గంటలకు కడప కోటిరెడ్డి సర్కిల్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గల తన తన శ్రీకృష్ణ గ్రైండింగ్ మిల్ వద్ద అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు బాబు తెలిపారు.

నిషేధిత ప్లాస్టిక్ కనిపిస్తే జరిమానా

పులివెందుల టౌన్, మే 8:మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు (సింగిల్ యూజ్ ప్లాస్టిక్) కనిపిస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన వ్యాపారస్తుల ప్లాస్టిక్ వాడితే రూ.5000 నుంచి రూ.20000 జరిమానా విధించడం జరుగుతుందని, వినియోగదారుడు వాడితే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గుడ్డ సంచులు, జనపనార సంచులు, ఇతర బయోడిగ్రేడబుల్ వాడాలని తెలిపారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

కడప (ఎర్రముక్కపల్లె) మే 8: మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి కడప నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ ప్రాంతాలను బుధవారం టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి ఆమె అనుచరులతోకలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కడప నగరంలో కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయమై ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందన్నార. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాంప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

● వ్యక్తి అరెస్టు

కడప (క్రైం), మే 8 : కడప నగరం రాజీవ్‌నగర్‌లో మద్యం బాటళ్లు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చయేసినట్లు వన్‌టౌన్ ఎస్ఐ రంగస్వామి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు రాజారెడ్డివీధికి చెందిన సుధీర్ 20 క్వార్టర్ బాటళ్లు అమ్ముతున్నట్లు సమాచారంరావడంతో ఈమ ఏరకు అతన్ని అరెస్టు చేసి మద్యం బాటళ్ల స్వాధీనం చేసుకునట్లు ఎతలిపారు.

2261 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఉద్యోగులు

పులివెందుల రూరల్, మే 8: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓ, ఓపీఓలతో పాటు వైద్య ఆరోగ్య పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్నారు.పులివెందుల డివిజన్ పరిధికి సంబంధించి పులివెందులలోని అహోబిలాపురం ఉన్నత పాఠశాల(మెయిన్)లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటుచేయగా ఉద్యోగులు ఓటును వినియోగించుకున్నారు. బుధవారం స్థానిక మినిసెక్రటేరియట్‌లో కేంద్రం ఏర్పాటుచేయగా ఓటును వినియోగించుకున్నారు. ఇప్పటి వరకు మొత్తం 2261 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు ఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు.

ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేయాలి

● తహసీల్దారుకు టీడీపీ వినతి



వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నేతలు

కడప (ఎడ్యుకేషన్), మే 8 :ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేయాలని టీడీపీ నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కడప నగరం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారుకు యాక్టు రద్దు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం పలు ప్రతిపాదనల దుష్పరిణామాలతో రాష్ట్రరైతాంగం తీవ్ర భయాందోళనకు గురైందన్నారు. వీటికి సంబంధించి రోజురోజుకూ వెలుగులోకి వస్తున్న సమాచారంతో ప్రజలుభయపడుతున్నారన్నారు. తక్షణం ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టంలో ప్రతిపాదించిన వ్యవస్థాగత ఏర్పాట్లకుసంబంధించిన నియమాలు అధికార పార్టీ కనుసన్నల్లో నడుచుకునే అధికారులకు పూర్తి అధికారాలు సంక్రమింపజేసి తద్వారా యాజమాన్య హక్కులను అతి సులువుగా అన్యాక్రాంతం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాసా కోదండరామ్, రవిశంకర్‌రెడ్డి, సుబ్బరాయుడు, లక్ష్మినరసయ్య, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న కడప కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప (కల్చరల్), మే 8: ఈనెల 13న జరుగు ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో ఓటు హక్కు వినియోగం పట్ల చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రాజీవ్ పార్క్ వద్ద ప్రత్యేక ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడారు. ఓటు అనేది హక్కు, ఆయుధం, మాత్రమేకాదని మంచి భవిష్యత్తు కోసం నాంది పలికేలా ఉండాలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోదీతోనే దేశానికి భద్రత..పసిడి భవిత

● కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి



వేదికపై ప్రధాని మోదీతో కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి



కమలాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భూపేష్‌రెడ్డి, పక్కన ఇరగంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

కడప, మే 8 (ఆంధ్రజ్యోతి): మోదీ ప్రధాన మంత్రిగా ఉండడం వల్లే ఈరోజు దేశ జనాభా ప్రశాంతంగా నిద్రపోతోందని కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి అన్నారు. బుధవారం కలికిరి ఎన్డీయే కూటమి భారీ బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. కడప నుంచి పోటీచేస్తున్న ఎన్డీయే కూటమి అభ్యర్థులను వేదికపైకి పిలిపించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ దేశానికి ఎలా రక్షణో, చంద్రబాబు రాష్ట్రానికి ఎలా రక్షణో వివరించారు. మోదీ హయాంలో శత్రుదేశాల తీవ్రవాదాన్ని తుదముట్టించారు. శత్రుమూకలు దేశం అంటే భయపడే విధంగా చేశారన్నారు. ఇక చంద్రబాబునాయుడు తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటారన్నారు. ప్రపంచంలో ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారంటే దానికి చంద్రబాబునాయుడే కారణమన్నారు. విభజిత రాష్ట్రాన్ని చంద్రబాబు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అయితే జగన్ భ్రష్టు పట్టించారన్నారు. జగన్ పాలనలో భూ మాఫియ, ఇసుక, మద్యం, సెటిల్‌మెంట్ మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ఏపీ బాగుపడాలన్నా, దేశం సురక్షితంగా ఉండాలన్నా మళ్లీ మోదీ ప్రధాని, చంద్రబాబు సీఎం కావాలన్నారు. కాగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని మోదీ కోరారు.

టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎద్దుల శంకర్



శంకర్‌కు నియామకపత్రం అందిస్తున్న శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె) మే 8: టీడీపీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా ఎద్దుల శంకర్‌ను నియమి స్తూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. అలాగే జిల్లా కార్యదర్శిగా బం డి ప్రతాప్, రామాంజనేయులలు, సుబ్బరాయుడు, నగర ఉపాధ్యక్షులుగా మూర్తి, తెలుగుయువత జి ల్లా ఉపాధ్యక్షుడిగా సుధీర్, నగర కార్యదర్శిగా అడపాల రాజా, జిల్యాదర్శిగా చలపతినాయుడు, మ హిళా ఉపాధ్యక్షురాలుగా నెల్లూరు నిర్మల నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం జిల్లా అధ్యక్షుడి కార్యాలయంలో వారికి నియమాక పత్రాలను అందించారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళి, బండి బాబు, శ్రీను, రాఘవ, కత్తి రవీంద్ర, గంపా వీరయ్య, రాంప్రసాద్‌రెడ్డిపాల్గొన్నారు.

టీడీపీ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా సుధీర్



కడప (ఎర్రముక్కపల్లె) మే 8 : టీడీపీ ఆదేశాల మేరకు కడప నగరానికి చెందిన జి. సుధీర్‌ను టీడీపీ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. బుధవారం శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ టీడీపీ విజయానికి కృషి చేస్తానన్నారు.

ఆశాలకు ఎన్నికల అలవెన్స్‌లు ఇవ్వాలి

కడప (మారుతీనగర్), మే 8 : ఆశాలకు ఎన్నికల అలవెన్స్‌లు ఇవ్వాలని ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు.మరియమ్మ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీడీపీలో చేరిక



రామిరెడ్డిపల్లెలో టీడీపీలో చేరుతున్న నరసింహారెడ్డి

వేంపల్లె, మే 8: వేంపల్లె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి నరసింహారెడ్డి టీడీపీలో చేరారు. రామిరెడ్డిపల్లె గ్రామంలో టీడీపీ నాయకులు రవితేజరెడ్డి, మాజీ సర్పంచు జగన్నాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీ అభివృద్ధి కోసం కృషిచేస్తానని తెలిపారు. మాజీ సర్పంచు శ్రీరామిరెడ్డి, టీడీపీ నాయకులు ఎస్‌బి జయ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలి, వర్షానికి నేలకూలిన ట్రాన్స్‌ఫార్మర్లు



ఊడిపోయిన 33 కేవీ లైన్ల కాసారాలు

చెన్నూరు, మే 8: మండల వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురిసిన వర్షం, వీచిన గాలి, పిడుగుల దెబ్బకు 8 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిని రూ.10 లక్షల మేరకు నష్టం వాటిల్లినట్లు ట్రాన్స్‌కో ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. ముఖ్యంగా పిడుగులు ఎక్కువగా పడడంతో 33 కేవీ లైన్‌లు దెబ్బతిన్నాయని, అలాగే చెన్నూరు నుంచి వల్లూరు, ఖాజీపేట మండలాలకు అనుసంధానంగా ఉన్న లైన్లపై చెట్లు కూలి సరఫరా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దీంతో సుమారు 12 గంటల పాటు శ్రమించి విద్యుత్‌ను పునరుద్ధరించామని ఈ సందర్భంగా వివరించారు.

బీటెక్ రవి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో పలువురు చేరిక



పులివెందులలో టీడీపీలో చేరిన వారితో బీటెక్ రవి

పులివెందుల టౌన్, మే 8: రోజురోజుకు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీనితో పా ర్టీలో జోష్ పెరిగింది. వరుసగా పార్టీని వీడుతున్న వారితో వైసీపీలో నిరాశ నెలకొంటోంది. గడిచిన నెలరోజులుగా టీడీపీలో చేరికలు పెరిగాయి. దీనితో గ్రామ, పట్టణాల్లో పార్టీ పట్ల ఆదరణ పెరుగుతుండడం విశేషం. తాజాగా పట్టణంలో పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి అయిన నన్ను, ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్కచాన్స్ పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్రానికి భవిష్యత్తు లేదన్నారు. ము స్లిం సమాజానికి అన్యాయం చేసింది వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ముస్లింకు ఒరిగింది శూన్యమన్నారు. ఏమీ చేయకపోగా ముస్లిం మైనార్టీలపై అక్కడక్కడ దాడులుచేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు, యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా వేసి స్వాగతం పలికారు. పఠాన్ ఇమ్రాన్, మాలిక్ బాష, షరీఫ్ బాష, మౌళ, కరిముల్లా, షఫివుల్లా తదితరులు పార్టీలో చేరారు. పట్టణ మాజజీ అధ్యక్షుడు మహబూబ్ బాష, ఖాసీంవలి, రంతుల్లా తదితర నాయకులు పాల్గొన్నారు.



టీడీపీ కడప నగర తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా మూర్తి దుర్గాకుమార్(సాయి)కు నియామకపత్రం అందిస్తున్న శ్రీనివాసరెడ్డి

కబ్జా భూములు కక్కిస్తాం: పుత్తా





సీకేదిన్నెలో జరిగిన బైక్ ర్యాలీలో పుత్తా నరసింహారెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి తదితరులు, బహిరంగ సభలో మాట్లాడుతున్న పుత్తా నరసింహారెడ్డి, కమలాపురంలో పుత్తా సమక్షంలో టీడీపీలో చేరికలు

● బైక్ ర్యాలీ భారీ సక్సెస్

సీకేదిన్నె, మే 8: కమలాపురం ఎమ్మెల్యే కబ్జా చేసిన భూములను కక్కిస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు రింగ్‌రోడ్డు నుండి మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నె వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని చింతకొమ్మదిన్నె మండలం అత్యంత ఖరీదైన మండలమని, ఇక్కడ భూములు ఎంతో విలువైనవన్నారు. ఈ భూములపై ఎమ్మెల్యే కన్నేసి లాగేస్తున్నారన్నారు. ప్రజల వద్ద నుంచి లాక్కున్న ప్రతి సెంటును తిరిగి వారికి ఇప్పిస్తామని, డీకేటీ ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. పొలతల్లో దేవుడి భూములకు కూడా రక్షణ లేకుండాపోయిందన్నారు. చెర్లోపల్లె లేఅవుట్ భూములను ప్రజలకు ఇళ్లస్థలాలకు కేటాయిస్తే ఆ భూములను అధికారుల చేత వెనక్కు తీసుకుని వాటిని కూడా కాజేశారన్నారు. ఊటుకూరు పొలంలో ముస్లింలకు కేటాయించిన భూములను కూడా ఆక్రమించి దౌర్జన్యంగా లాక్కుని అక్కడ డీకేటీ భూములను ఆక్రమించుకున్నారని, గతంలో ఆందోళన చేపడితే కొన్ని రోజులు ఆపి తిరిగి యధావిధిగా పనులు సాగిస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిపై చర్యలు తీసుకుని ఎవరి భూములు వారికి ఇప్పిస్తామన్నారు. సిద్ధం... సిద్ధం అంటూ ప్రజల ఆస్తులు కాజేసేందుకు వైసీపీ నాయకులు సిద్ధమవుతున్నారని, ప్రజలు గత అయిదేళ్ల నుంచి అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఇప్పటికైనా ప్రజలు టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అన్నదాతకు ఉపయోగపడే ప్రాజెక్టులు గత 20 ఏళ్లుగా నత్తనడకన సాగిస్తూ బినామీ పేర్లతో వైసీపీ ఎమ్మెల్యే ముందుకు సాగనివ్వకపోవడంతో రైతులకు సాగునీరు అందక ప్రజలకు తాగునీరు అందక ఇబ్బందిపడుతున్నారన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తూనే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ఉద్యోగ కల్పన చేస్తామన్నారు. వైసీపీ తెచ్చిన భూరక్ష చట్టాన్ని రద్దు చేసి ప్రజల భూములకు రక్షణ కల్పిస్తామని, వైసీపీ నాయకుల కబ్జాకు గురికాకుండా చంద్రబాబు అన్ని చర్యలు చేపడుతారన్నారు. తెలుగుదేశం పార్టీలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రతి పండుగకు పండుగ కానుకలు, పెళ్లిళ్లకు పెళ్లి కానుకలు అందించడంతోపాటు రేషన్ బియ్యాన్ని సైతం ప్రజలకు అనుకూల స్థలంలో డీలర్ వద్ద తీసుకుపోయే ఏర్పాటు చేస్తామని, రేషన్ బండికోసం కూలి పనులు మానుకుని ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా చేస్తామన్నారు.

టీడీపీ బైక్ ర్యాలీ భారీ సక్సెస్ అయింది. ఊహించినదాని కంటే ఎక్కువ మంది జనాలు రావడంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఉరకలేస్తోంది. మూడు కిలోమీటర్లు సాగిన బైక్ ర్యాలీ మూడు వేలమందికిపైగా హాజరయ్యారు. దాదాపు గంటన్నరకు పైగా ర్యాలీ జరిగింది. అడుగడుగునా గజమాలలతో ప్రజలు కాబోయే ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డిలకు ఘనంగా స్వాగతం పలికారు. బాణసంచా, పార్టీ జెండాలతో బైక్ ర్యాలీ, టీడీపీ నినాదాలతో మార్మోగింది. కార్యక్రమంలో జనసేన నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు క్రిష్ణారెడ్డి, మోహన్‌బాబు, క్రిష్ణకిశోర్‌రెడ్డి, డి.వి.సుబ్బారెడ్డి, పీరూ ప్రసాద్, రాజారావు, నజీర్, శంకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కమలాపురం రూరల్: అవినీతి ప్రభుత్వాన్ని తరిమివేద్దాం, అభివృద్ధికై టీడీపీకి ఓటేద్దామంటూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం యల్లారెడ్డిపల్లె, అప్పారావుపల్లె గ్రామాల్లోనూ, కొండాయపల్లె గ్రామంలో యువ నాయకుడు పుత్తా సాయి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 60 కుటుంబాలవారు టీడీపీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, అందుకు కారణం అవినీతి ప్రభుత్వమేనన్నారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపుదామని, అభివృద్ధి చేసే తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేద్దామన్నారు.

పుత్తా కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం

నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సతీమణి పుత్తా నరశమ్మ ఆయన కోడలు శ్రీచైతన్యరెడ్డి ఆయన కుమార్తె దివ్యశ్రీరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి క్రిష్ణచైతన్యరెడ్డికి మద్దతుగా బుధవారం నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. వారి రాక సందర్భంగా 20వ వార్డు కౌన్సిలరు నీలం ప్రమీల నరేంద్ర వారికి పూలమాలలు, శాలువాతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాదర్‌బాషా, జంపాల నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, దివాకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వాసుదేవరెడ్డి, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టీడీపీలో చేరిన వారిలో రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో చేరారు.

వల్లూరు: రాబోవు ఎన్నికల అనంతరం టీడీపీ అఖండ మెజార్టీతో గెలిచి రామరాజ్యం స్థాపించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కమలాపురం టీడీపీ అభ్యర్థి చైతన్యరెడ్డి సోదరుడు సాయి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కమలాపురం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు.

చెన్నూరు: కష్టపడితే టీడీపీకి మంచి మెజార్టీ వస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. రామనపల్లిలో వైసీపీలో కీలక నేతగా బాధ్యతలు నిర్వహించిన ఆ గ్రామ మాజీ సర్పంచ్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ బుధవారం పుత్తా సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు శ్రీలక్ష్మి భర్త వైసీపీ నేత చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచ్ దీపం స్వప్నిక, ఉప సర్పంచ్ పుత్తా వేణుగోపాల్‌రెడ్డి, పుత్తా మహీంద్రారెడ్డి, నరసింహులు, పెంచలయ్య, శివరామకృష్ణ, సునీల్‌కుమార్‌రెడ్డి, పి.వెంకటసుబ్బారెడ్డితో పాటు 200 కుటుంబాలు టీడీపీలో చేరారు.



చెన్నూరులో పుత్తా చైతన్యరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన రామన శ్రీలక్ష్మీ, తదితరులు

ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి జీవిత ఖైదీ మృతి

కడప(క్రైం), మే 8: కడప కేంద్ర కారాగారంలో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న ఉప్పర రంగయ్య అలియాస్ పూజారి (48) (సీటీ నెం.7925) బుధవారం ఉదయం డెయిరీ షెడ్డుపై కూలిన చెట్టుకొమ్మలు తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. రిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రిమ్స్ ఏఎస్ఐ యోగేంద్ర వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా ఆగలి మండలం హనుమాన్‌పల్లెకు చెందిన ఉప్పర రంగయ్య అలియాస్ పూజారి 2019 ఫిబ్రవరి 2 నుంచి హత్య కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్నాడు. ఇతని ప్రవర్తన బట్టి సెమీ ఓపెన్ ఎయిర్ జైలు ఖైదీ బృందంలో ఉన్నాడు.. మిగతా ఖైదీలతో కలిసి పాల డెయిరీ, గార్డెనింగ్ పనులకు వెళ్లేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కేంద్ర కారాగార ఆవరణంలోని డెయిరీ షెడ్డుపై పెద్దచెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. ఈ కొమ్మలు తొలగించేందుకు బుధవారం రంగయ్య చెట్టుపైకి ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి రేకు మీద మోపడంతో రేకు విరిగి అతను కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.. జైలు సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



మృతిచెందిన రంగయ్య (ఫైల్)

ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తున్న ఐదుగురిపై కేసు

కడప(క్రైం), మే 8: వైసీపీ నేతల ఆదేశాల మేరకు అధికార పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు బుధవారం కడప నగరంలోని ఓం శాంతినగర్‌లో ఓటర్లకు డబ్బులు పంచుతుండగా చిన్నచౌకు పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఓటర్ల లిస్టుతో పాటు రూ.91,500 నగదు సీజ్ చేశారు. డబ్బులు పంచుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం : ఎస్ఈ

కడప(నాగరాజుపేట), మే 8: విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా విద్యుత్‌శాఖ అధికారి ఎస్.రమణ అన్నారు. బుధవారం కడపలోని తన చాంబరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రతిఒక్కరూ విధిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈదురు గాలులు, వర్షాల వల్ల తెగిపడిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండి సంబంధిత అధికారులకు కానీ లేదా దగ్గరిలోని ఉప కేంద్రాల్లో ఉండే సిబ్బందికి తెలపాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు టోల్‌ఫ్రీ నెంబరు 1912ను ఉపయోగించాలన్నారు. మూగజీవాలు పొలాల్లో తెగిపడిన విద్యుత్ వైర్లను తాకనీయకుండా వాటి యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయన్నారు. పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కొంతస్థలం కేటాయించుకుని వాటి వద్దకు ఎవరూ వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల కింద బోరు వేయరాదన్నారు. ప్రతి ఇంటికీ విధిగా ఎర్తింగ్ చేయించుకోవడం వల్ల విద్యుత్ పరికరాల వల్ల కలిగే విద్యుత్ షాక్‌లను అరికట్టవచ్చన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టడంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మద్యం దుకాణాల్లో ఎటువంటి కల్తీలు లేవు

కడప (క్రైం), మే 8: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించే మద్యం.. కల్తీలు లేవని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ఏపీఎస్‌బీసీఎల్ వారిచే అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మద్యాన్ని మాత్రమే విక్రయిస్తున్నట్లు కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహేశ్‌కుమార్ అన్నారు. మద్యం దుకాణాల్లో విక్రయాలు 2022-23, 23 - 24 సంవత్సరాల్లో విక్రయాలు గణాంకాలు తగ్గాయని, అయితే ఈ మద్యాన్ని వైజాగ్, కాకినాడ గుంటూరు, కర్నూలు, చిత్తూరు పట్టణాల్లో నెలకొల్పిన ల్యాబోరేటరీల్లో క్షుణ్ణంగా పరీక్షలు జరిగిన తర్వాతే డిపోలకు చేరుతాయని వివరించారు.

పులివెందుల సీఐపై చర్యలు తీసుకోండి

● ఎన్నికల అధికారికి దస్తగిరి ఫిర్యాదు

పులివెందుల, మే 8: పులివెందుల సీఐ శంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వైఎస్ వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి కోరారు. ఈ మేరకు బుధవారం పులివెందుల ఎన్నికల అధికారి వెంకటేశులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ తాను పులివెందుల నియోజకవర్గం నుంచి జై భీమ్ రావు పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నానన్నారు. ఎన్నికల అధికారుల నుంచి అనుమతి పొంది ప్రచార వాహనం తిప్పుతున్నా అన్నారు. వైసీపీ నాయకులు తన ప్రచార వాహనంపై ఈ నెల5వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో గాంధీసర్కిల్ వద్ద వైసీపీ రౌడీలతో, గుండాలతో ఇటుకలతో, రాళ్లతో, కర్రలతో దాడి చేసి మా డ్రైవర్‌ను చంపుతామని బెదిరించారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసే లోపే పులివెందుల సీఐ శంకర్‌రెడ్డి తనకు ఫోన్ చేశారన్నారు. నీ ప్రచార వాహనంపై వాటర్ ప్యాకెట్లతో దాడి చేశారని చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. అనంతరం తాను విషయం తెలుసుకున్నా అన్నారు. సీఐ వైసీపీ గుండాలను వెనుకేసుకొస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. తాను వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా ఉన్నా అన్నారు. సీఐ శంకర్‌రెడ్డి, మరికొందరు వైసీపీ నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. తనకు ప్రాణ రక్షణ కల్పించి, సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రేపు ఐపీఎల్ క్రీడాకారుల ఓపెన్ సెలక్షన్స్

కడప(స్పోర్ట్స్) మే 8: నగర రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం నెట్స్‌లో ఈనెల 10న ఐపీఎల్ 2024 సీజన్-3 మ్యాచ్‌లలో పాల్గొనే క్రీడాకారుల ఓపెన్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, సౌత్‌జోన్ కన్వీనర్ అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు. ఈ ఎంపికల్లో అర్హత, ఆసక్తిగల కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. కాగా ఈ నెల 9న సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వుంటుందని, ఇందులో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 18 సంవత్సరాలు పైబడి వుండాలన్నారు.

గాలివాన బీభత్సం

● నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

● రూ.2 లక్షలు ఆస్తినష్టం

వల్లూరు, మే 8: మంగళవారం రాత్రి పెనుగాలుల బీభత్సానికి, గాలివాన ధాటికి చెట్లు నేలకొరిగాయి. 40 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో దాదాపు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఏఈ తెలిపారు. మండల కేంద్రమైన వల్లూరు బీసీకాలనీలో ఉన్న కోటా వద్ద వేప చెట్టు నేలకొరిగి కోట గోడ రాళ్లు పడిపోయాయి. వల్లూరు ఇతిహాసానికి, చరిత్రకు, గత రాజుల వైభవానికి ఈ కోట గుర్తుగా ఉండేదని తెలిపారు. ఇది పడిపోవడంతో అక్కడున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తానికి గాలివాన రావడంతో కొంత మేర ఉపశమనం కలిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

కడప
అన్నమయ్య
గురువారం 9 మే 2024

జన కేతనం
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com

ఓటుహక్కును వినియోగించుకోండి



కడప (ఎర్రముక్కపల్లె), మే8: 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయ పౌరుడికీ ఓటు హక్కు రాజ్యాంగం ప్రసాదించింది. ప్రతి ఓటరూ తమ హక్కును వినియోగించుకోవాలి. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ మేధావులు, రాజకీయ పార్టీలు పదే పదే చెబుతుంటాయి. ఒక్కో నియోజకవర్గంలో చాలా మంది ఎన్నికల బరిలో ఉంటారు. అభ్యర్థులకు ఓటు వేయడం ఇష్టం లేకపోతే చివరి వరుసలో ఉన్న నోటా బటన్ నొక్కితే సరిపోతుంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారిగా కేంద్ర ఎన్నికల సంఘం నోటాకు అవకాశం కల్పించింది.

'నల్లారి'ది నల్లేరుపై నడకే

- 'చింతల' స్థితిపై జనం పెదవి విరుపు • ఉవ్వెత్తున ఎగిసిన కెరటం • నారా లోకేశ్ పర్యటనతో పీలేరులో జోష్
- అక్రమ కేసులతో పెరిగిన కసి • భారీ చేరికలతో టీడీపీలో సమరోత్సాహం • ప్రభుత్వ, నేతల వ్యతిరేకతతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి

పీలేరు, మే 8: ఓటమి వెక్కిరించినా కుంగిపోకుండా గెలవాలన్న కసి, జోష్‌తో పీలేరులో టీడీపీ సమరోత్సాహంలో ఉండగా, ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక నేతలు దురాక్రమణల పర్వంపై ప్రజల్లో పెరిగిన అసహనంతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఎడతెగని వరుస చేరికలతో టీడీపీ టాప్ గేర్‌లో ఉండగా, అంతర్గత కలహాలు, అసమ్మతి, అసంతృప్తులతో వైసీపీ ఇబ్బంది పడుతోంది. ప్రభుత్వ విధానాలు, స్థానిక నేతల ఆక్రమణలపై రాజీలేని పోరాటం చేసిన నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ప్రజల మన్ననలు చూరగొని ఈ ఎన్నికల్లో విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతుండగా, పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్నా 'రబ్బరు స్టాంపు'గా పేరుసంపాదించుకున్న చింతల రామచంద్రారెడ్డి ఎదురీదుతున్నారు. 2019 ఎన్నికల తరువాత వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నల్లారి కుటుంబాన్ని ఒంటరిని చేయాలన్న ఏకైక లక్ష్యంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పీలేరులో రాజకీయాలు సాగించారు. వారు వలసలు ప్రోత్సహించిన తీరు, సాగించిన ప్రలోభాల పర్వంతో పూర్తిగా ఖాళీ అయిపోయిందనుకున్న స్థితి నుంచి అధికారంలో ఉన్న పార్టీకి ముచ్చెటమలు పట్టించే స్థాయికి చేరుకోవడంలో పీలేరు టీడీపీ ఇన్‌చార్జ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి కృషి దాగి ఉంది. 2019 ఎన్నికల్లో రెండోసారి ఓటమి ఎదురైనా, ప్రత్యర్థి వర్గం పదేపదే ఇబ్బందిపెడుతున్నా, చెంతనున్న వారు చేజారుతున్నా ఏనాడూ ధైర్యం కోల్పోలేదు. అధికార పార్టీలో బలవంతులు ఉన్నారని భయపడి నిస్సహాయంగా చేష్టలుడిగి కూర్చున్న క్యాడర్‌లో సైతం ఆయన ఆత్మవిశ్వాసం నింపి అంచెలంచెలుగా పార్టీని పునర్నిర్మించారు. ప్రభుత్వ విధానాలు, స్థానిక నేతల అవినీతి, అక్రమాలపై పోరుబాట పట్టారు. నియోజకవర్గంలోని ఏ మూల ఏ అన్యాయం జరిగినా స్పందిస్తూ బాధితుల గొంతుకగా నిలిచారు. పార్టీ పిలుపుతో ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. వ్యక్తిగత అభిప్రాయభేదాలను పక్కనపెట్టి పార్టీని కుటుంబంలా చూడడం నేర్చుకున్నారు. టీడీపీ నేతల చిత్తశుద్ధిని ప్రజలు కూడా విశ్వసిస్తూ టీడీపీ వెంట నడవడం ప్రారంభించారు. చివరకు టీడీపీకి ఎటువంటి ప్రాతినిధ్యం లేని కుగ్రామాల నుంచి సైతం ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్నారు. 2019 అధికారంలోకి వచ్చిన కొత్తల్లో ఇక పీలేరు నుంచి టీడీపీని సమూలంగా తుడిచి పెట్టేయవచ్చని ప్రగల్భాలు పలికిన వైసీపీ నేతలు ప్రస్తుతం ప్రజలను, తమ పార్టీ క్యాడర్ టీడీపీలోకి వెళ్లకుండా కట్టడి చేసేందుకు చెమటోడుస్తున్నారు.

భూఆక్రమణలపై పోరుబాటతో ప్రజల్లోకి...

2019 ఎన్నికల్లో ఓటమి వెక్కిరించినా నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి కుంగిపోలేదు. ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతోనే తమ కుటుంబం పనిచేస్తోందని, పదవులతో తమకు నిమిత్తం లేదని ఆయన పదేపదే చెబుతూ అప్పట్లో పార్టీ క్యాడర్‌లో ధైర్యం నింపే ప్రయత్నం చేసేవారు. నల్లారి కిశోర్ కుమార్ రెడ్డికి అటు రాజకీయంగా, ఇటు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెంచేందుకు అధికార పార్టీ నేతల భూఆక్రమణలు కలిసి వచ్చాయి. వైసీపీ నేతలు ప్రభుత్వ, డీకేటీ, ప్రైవేటు భూముల ఆక్రమణలకు తెగపడడంతో నియోజకవర్గవ్యాప్తంగా ప్రజల్లో అభద్రతాభావం నెలకొంది. ఇదే అంశాన్ని నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి తన పోరాటానికి ఆయుధంగా మలుచుకున్నారు. పీలేరు పట్టణం, దానికి ఆనుకుని ఉన్న ఎర్రగుంటపల్లె, దొడ్డిపల్లె, గూడరేవుపల్లె, బోడుమల్లువారిపల్లె, ముడుపులవేముల గ్రామ పంచాయతీల్లో అధికారపార్టీ నేతలు సుమారు రూ.400 కోట్లు విలువైన 600 ఎకరాల భూములను ఆక్రమిం చుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో సరిపెట్టకుండా గూగుల్ మ్యాప్స్ వంటి సాంకేతిక ఆధారాలు సహా పాత్రికేయులకు అందించడం, ఆక్రమణలపై జిల్లా ఉన్నతాధి కారులు, రాష్ట్ర లోకాయుక్త, హైకోర్టులో ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలు తామెక్కడా ఆక్రమణలు, అవినీతికి పాల్పడలేదని బుకాయించినా విషయం పెద్దదవడంతో ప్రభుత్వం నష్టనివారణ చర్యలకు ఉపక్రమించింది. ఆయన అందించిన ఆధారాలతో విచారణ చేయాలని అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ, అప్పటి మదనపల్లె సబ్-కలెక్టర్ జాహ్నవిని ఆదేశించారు. ఆమె పర్యవేక్షణలో ఆరుగురు తహసీల్దార్లతో కూడిన 60 మంది సభ్యుల బృందం సుమారు రెండు నెలలపాటు విచారణ జరిపింది. కిశోర్ కుమార్ రెడ్డి సేకరించిన ఆధారాలన్నీ నిజమేనని, అధికార పార్టీ నేతలు సుమారు రూ.400 కోట్లు విలువైన 600 ఎకరాల భూముల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించారని సబ్-కలెక్టర్ జాహ్నవి కలెక్టర్‌కు నివేదిక అందజేసింది. దీంతో కిశోర్ కుమార్ రెడ్డి నైతిక విజయం సాధించినట్లైంది. ఫలితంగా నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం మొదలైంది.



'యువగళం'తో పీలేరులో నవశకం

ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై పార్టీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నా 2023 మార్చిలో పీలేరులో జరిగిన నారా లోకేశ్ 'యువగళం' పాతయాత్ర పీలేరు టీడీపీలో నవశకానికి నాంది పలికింది. చిత్తూరు జిల్లా కల్లూరు నుంచి పీలేరులోకి ప్రవేశించిన లోకేశ్ పాదయాత్రకు నేతల అంచనాలను తలకిందులు చేస్తూ పట్టణం సహా మండలంలోని అనేక గ్రామాల నుంచి సుమారు 10 వేల మంది చిత్తూరు మార్గం రైల్వేగేటు వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ఇసుక వేస్తే రాలనంత జనం పోగయ్యారు. కేవలం పీలేరు పట్టణమే కాకుండా పీలేరు నియోజకవర్గంలో ఆయన పాదయాత్ర సాగిన కలికిరి, వాల్మీకిపురం పట్టణాల్లోనూ ప్రజలను నుంచి విశేష స్పందన లభించింది. ప్రజల్లో తమ పట్ల, తమ పార్టీ పట్ల లభించిన స్పందనను చూసి టీడీపీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నిండింది. ఎన్నికల వాతావరణం ప్రారంభమైన నాటి నుంచీ టీడీపీలోకి భారీ స్థాయిలో చేరికలు జరిగాయి.

పుంగనూరు, అంగళ్లు కేసులతో పెరిగిన కసి

పుంగనూరు, అంగళ్లులో జరిగిన చంద్రబాబు పర్యటన సందర్భంగా అధికార పార్టీ సృష్టించిన అల్లర్ల కేసులో పీలేరు నియోజకవర్గానికి చెందిన 135 మంది వైసీపీ నేతలను అకారణంగా కేసుల్లో ఇరికించారు. కేసుల్లో ఉన్న వారు చెట్టుకొకరు, పుట్టకొకరు పారిపోయి ఎక్కడెక్కడో తలదాచుకున్నారు. దానిని అవకాశంగా మలుచుకుని కేసుల్లో ఉన్న వారిని తమ వైపు తిప్పుకోవాలని వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నించారు. వివిధ రకాల ఆశలు చూపి సామాన్య కార్యకర్తల నుంచి నాయకుల వరకు లొంగదీసుకోవాలని ప్రయత్నించారు. నల్లారి కిశోర్ కుమార్ రెడ్డిపై నమ్మకంతో ఏ ఒక్కరూ వారికి లొంగలేదు. ఆయన కూడా వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొంత నిధులతో వారందరికీ హైకోర్టులో బెయిలు సంపాదించారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి వైసీపీ నేతలకు బుద్ధిచెప్పాలన్న కసి పెరిగింది. తమ పరిధిలో శ్రమించి తమ ప్రాంతంలో అధికార పార్టీ పట్ల అసంతృప్తి, అసమ్మతితో ఉన్న సామాన్య కార్యకర్తలు మొదలు ఓ మోస్తరు నేత వరకు ఆకర్షించి పార్టీలోకి చేర్చుకోవడం ప్రారంభించారు. దీంతో ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచీ పీలేరు నియోజకవర్గంలో టీడీపీలోకి వలసలు పెరిగాయి.

భారీగా చేరికలతో దూకుడు పెంచిన టీడీపీ

ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో టీడీపీ నేతలు వైరిపక్షంలోని అసంతృప్తులను ఆకర్షించడం ప్రారంభించారు. అలా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని నాయకత్వం శ్రమించి తమ పరిధిలో చేరికలను ప్రోత్సహించారు. అలా కలికిరి మండలంలో కలికిరి సిట్టింగ్ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ రెడ్డి, మహల్ గ్రామ మాజీ సర్పంచ్ ఖాజా హుస్సేన్, ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ అధ్యక్షుడు పూల అన్వర్ బాషా, కేవీపల్లె మండలంలో మాజీ ఎంపీపీ, బీజేపీ నేత తిమ్మాపురం రఘురామిరెడ్డి, కలకడ మండలంలో మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ వంగిమళ్ల మధుసూదన్ రెడ్డి, పీలేరు మండలం తలపుల పంచాయతీ మాజీ సర్పంచ్ అబ్బవరం అమరనాథరెడ్డి లాంటి ప్రజావ్యతిరేకత లాంటి నేతలను పార్టీలోకి ఆహ్వానించి ఆయా ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేసుకున్నారు. ఆయా మండలాల్లోని వైసీపీ ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు పెద్దఎత్తున టీడీపీలో చేరగా, సామాన్య ప్రజలు సైతం స్వచ్ఛందంగా తరలి వచ్చి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని ఆయన విజయం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞలు పూనారు.



కిషోర్ కుమార్ రెడ్డి



రామచంద్రారెడ్డి

ఆత్మరక్షణలో వైసీపీ

టీడీపీ సమరోత్సాహంతో కదం తొక్కుతుండగా అధికార వైసీపీ మాత్రం ఆత్మరక్షణలో పడింది. ఎప్పుడు, ఏ మండలంలో ఎవరు పార్టీని వీడుతున్నారో, ఎప్పుడు టీడీపీలో చేరిపోతున్నారో అర్థంకాక ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక నేతలపై వైసీపీ క్యాడర్‌లోనే తీవ్రమైన అసంతృప్తి, ఆగ్రహ జ్వాలలు బహిర్గతం అవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో అధికార పార్టీ నేతలు సాగించిన భూఆక్రమణల పర్వం, ప్రశ్నించిన వారిపై దాడులు, అడ్డుకోబోయిన వారిపై అక్రమ కేసుల కారణంగా వైసీపీకి స్వపక్షంలోనే అసమ్మతి ఎదురవుతోంది. దానికి తోడు పదేళ్లు ఎమ్మెల్యేగా కొనసాగినా నియోజకవర్గంపై తనదైన ముద్ర వేసుకోవడంలో చింతల రామచంద్రారెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. పార్టీ వ్యవహారాల దగ్గర నుంచి ప్రభుత్వ కార్యక్రమాల వరకు పెద్దిరెడ్డి కుటుంబంపై ఆధారపడడం, ఏ చిన్న పని కోసం ఎవరు వెళ్లినా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఆశ్రయించమని సలహా ఇవ్వడంతో ఆయన పై వైసీపీ శ్రేణుల్లోనే కాకుండా నియోజకవర్గ ప్రజల్లోనూ అసంతృప్తి, అసహనం పెరిగింది. చింతల కేవలం రబ్బరు స్టాంపుగానే మిగిలిపోయారని, తమను నమ్ముకున్న వారి కోసం సొంత అన్నతో విభేదించి మరీ బయటకు వచ్చిన నల్లారి కిశోర్ కుమార్ రెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపిద్దామన్న నిర్ణయానికి నియోజకవర్గ ప్రజలు వచ్చారు.



ప్రసాదరావు, చిత్తూరు ఎంపీ అభ్యర్థి



వరప్రసాద్, తిరుపతి ఎంపీ అభ్యర్థి




ప్రధాని మోదీకి అభివాదం చేస్తున్న చిన్నారి



సభావేదికపై నుంచి అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ
చిత్రంలో జాతీయ టీడీపీ కార్యదర్శి నారా లోకేష్, జనసేనాన నేత నాగబాబు



కిరణ్ కుమార్ రెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి



నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,
పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి



జయచంద్రా రెడ్డి,
తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి



రాంగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ



చల్లా రామచంద్రారెడ్డి,
పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి



సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి
ఎమ్మెల్యే అభ్యర్థి



అరవ శ్రీధర్, రైల్వేకోడూరు
ఎమ్మెల్యే అభ్యర్థి

హింసా పాలనను అంతం చేసేందుకే పొత్తు

- మాజీ సీఎం, రాజంపేట పార్లమెంటు బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి

కలికిరి, మే 8: రాష్ట్రంలో నెలకొన్న హింసాత్మ క పరిపాలనను అంతం చేసేందుకే బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడాల్సి వచ్చిందని మాజీ సీఎం, రాజంపేట పార్ల మెంటు బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కలికిరి సమీ పంలోని నగరిపల్లె వద్ద ప్రధాన మంత్రి హాజరైన 'ప్రజాగళం' సభలో ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా పెండింగ్‌లో వున్న చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు నరేంద్ర మోదీ మోక్షం కలిగించారని, రాబోయే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అమలవు తుందని చెప్పారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నిక ల్లో బీజేపీ 370 సీట్లు సాధిస్తుందని ధీమాగా వుందని, అందులో రాజంపేట సీటు వుండేలా అవకాశం ఇవ్వాలని కిరణ్‌కుమార్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన రావాలని మూడు పార్టీల నేతలు కృషి చేయాలన్నారు. తనతో పాటు అసెంబ్లీకి టీడీపీ, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 12 ఏళ్లు గుజరాత్ సీఎంగా, పదేళ్లు ప్రధానిగా ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా పాలన సాగించడం మోదీకి దక్కిన గౌరవప్రద విజయంగా కొనియాడారు. పీలేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న అక్రమాలు, అరాచకాల ఆధారంగా పెద్దిరెడ్డిపై ఐదేళ్లుగా అహర్నిశలూ చేసిన పోరాటానికి అండగా నిలబడి కలిసొచ్చిన టీడీపీ నేతలు, కార్యకర్తలకు ఆయన జోహార్లు అర్పించారు. మనమంతా అవిశ్రాంతంగా ఇన్నాళ్లూ ఏకతాటిపై పోరాడాం, నాతోపాటు తన అన్న కిరణ్ కుమార్ రెడ్డిని కూడా గెలిపించాలని కోరారు. పుంగనూరు టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అరా చకాలు పరాకాష్టకు చేరుకుని, కులాల మధ్య చిచ్చు పెడుతూ వచ్చారని విమర్శించారు. వైసీపీని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు, కబ్జాలు, దుర్మార్గాలను తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రా రెడ్డి ఏకరువు పెట్టారు. తాజాగా ఏడు నెలల గర్భిణి తాగునీటి సమస్య ప్రస్తావిస్తే ఆమెను కాళ్ళతో తన్ని గాయపరిచారని గుర్తు చేశారు. శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో రోడ్డు వేస్తే వైసీపీ ప్రభుత్వం గుంతలు తవ్విందని ఆరోపించారు. ఎంఎల్‌సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏ కులా న్నీ, వర్గాన్నీ వదలకుండా వేధించి హింసిం చడమే పనిగా పెట్టుకుందన్నారు. జనసేన నేత నాగబాబు మాట్లాడుతూ తాను జనసేనానే అయినా మోదీకి అభిమానినని వెల్లడించారు. దేశం గర్వపడే విధంగా మోదీ పాలన సాగిందని కితాబిచ్చారు. శ్రీవాణి టికెట్ల నుంచి అన్నింట్లోనూ టీటీడీని భ్రష్టు పట్టిస్తున్నారని, టీటీడీలో అన్యమతస్తుల ఉద్యోగులను తొలగించాలని డిమాండ్ చేశారు. తిరుపతి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి వరప్రసాద్, చిత్తూరు టీడీపీ అభ్యర్థి ప్రసాదరావు, కడప టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, తిరుపతికి చెందిన జనసేన నాయకుడు హరిప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను ఏకరువు పెట్టారు. వీటన్నిటికీ ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించడమే శాశ్వత పరి ష్కారమని వారు ఘంటాపథంగా వివరించారు.



సభావేదికపై ప్రధాని మోదీతో మాట్లాడుతున్న నారా లోకేష్
పక్కనే రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి

తెలుగులో ప్రసంగం ప్రారంభం

కలికిరిలో జరిగిన 'ప్రజాగళం' ప్రచార సభలో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభిం చారు. 'నా ఆంధ్ర కుటుంబసభ్యులందరికీ నమస్కారాలు' అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 'ఇది అన్నమయ్య నడయాడిన నేల' అం టూ పదకవితా పితామహుడు అన్నమయ్యను గుర్తు చేసుకున్నారు. తన ప్రసంగం మధ్యలో 'ఆంధ్రప్రదేశ్ వికాసం మోదీ లక్ష్యం', 'ఆంధ్రప్రదేశ్‌లో కూడా డబు ల్ ఇంజన్ సర్కారు రావాలి' 'కిరణ్ కుమార్ రెడ్డి నా మిత్రుడు' అంటూ తెలుగులో మాట్లాడారు. ఆయన తెలుగులో మాట్లాడినప్పుడల్లా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సభకు హాజరైన వారు తమ కేరింతలు, కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

ప్రధాని సభకు జనసందోహం

నిర్వాహకుల అంచనాలను తారుమారు చేసి ప్రధాన మంత్రి సభకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. పీలేరు నియోజకవర్గం నుంచి భారీగా చేరుకున్నారు. కడప, చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో బస్సులు, కార్లు, టెంపోల ద్వారా జనం హాజరయ్యారు. సభలో కూడా ప్రధాని ప్రసంగానికి విశేష స్పందన లభించింది. సభకు పెద్ద ఎత్తున జనం చేరుకోవడం వరకూ బాగానే జరిగింది కానీ, సభ పూర్తయిన అనంతరం అక్కడి నుంచి వాహనాలు బయటపడటానికి నాలుగు గంటలకు పైగా సమయం పట్టింది. రాత్రి తొమ్మిది తరువాత కూడా ట్రాఫిక్ స్థంభన మధ్య వాహనాలు రోడ్డెక్కడానికి నానా కష్టాలు పడ్డారు. రాత్రి పొద్దుపోయే వరకు కూడా పెద్ద సంఖ్యలో వాహనాలను క్రమబద్ధీకరించడానికి పోలీసులు నిర్విరామంగా కృషి చేస్తూనే కనిపించారు. మొత్తానికి ఊహించిన దానికన్నా రెట్టింపు స్థాయిలో సభ విజయవంతం కావడంతో ఎన్డీయే కూటమి అభ్యర్థుల్లో హుషారు పెంచింది.

43 నిమిషాలు గడిపిన ప్రధాని

కలికిరి ప్రచారసభలో ప్రధాని నరేంద్ర మోదీ 43 నిమిషాలు గడిపారు. రేణిగుంట నుంచి బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు హెలీక్యాప్టర్ ద్వారా సభాస్థలికి చేరుకున్న ఆయన వేదిక మీదకు 4.08 గంటలకు చేరారు. వేదిక వద్దకు ప్రధాని రాగానే ప్రజలందరూ లేచి నిలబడి కరతాళధ్వనులతో ఆయనకు స్వాగతం పలికారు. సభకు వచ్చిన తరువాత ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులైన పలువురు మహిళలను సన్మానించారు. 4.22 గంటలకు తన ప్రసంగాన్ని ప్రారంభించి 4.50 గంటలకు ముగించారు. 4.51 గంటలకు వేదిక దిగి హెలీప్యాడ్ వద్దకు వెళ్లి 5.04 గంటలకు తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

వైసీపీకి ఓటు...మన ఆస్తులకు పోటు




మైదుకూరు.. పుట్టా సమక్షంలో చేరిన ముత్తరాయపల్లెవాసులు, డాంఖాన్‌పల్లె గ్రామస్థులు

మైదుకూరు రూరల్ మే 8 : రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా మన ఆస్తులను స్వాధీనం చేసుకున్నా అడిగే నాథుడేలేకుండా చేసేందుకు కుట్రపన్నుతున్నారని, వైసీపీకి ఓటు వేసి గెలిపిస్తే మన ఆస్తులు మరచి పోవాల్సిందేనని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. స్థానిక కళ్యాణమండపంలో బుధవారం చాపాడు మండలం బద్రి పల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పందిటి డేవిడ్ అనుచరవర్గం సుమారు వందకు పైగా కుటుంబాలు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.కార్యక్రమంలో మేకలబాబు,గుత్తి నారాయ ణ,యాపరాలచిన్న,రమేష్,సుదర్శన్,లాజర్,శ్యామ్,చిన్నయ్య,వంశీ పాల్గొన్నారు.

ముత్తరాయపల్లెకు చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక : మండలంలోని డాంఖాన్‌పల్లె పంచాయతీలోని ముత్తరాయపల్లెకు చెందిన అన్వర్,అమీర్,హుస్సేన్ పీరా,మాజు షరీఫ్,అబ్దుల్,మౌలాలి,దస్తగిరి, మాబు హుస్సేన్ వారి అనుచరవర్గం సుమారు 30 కుటుంబాలు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలా. ధ్యక్షుడు భీమయ్య, కొండాభాస్కర్ రెడ్డి,శీర్లనాగమోహన్,సలీంబాష, చంద్ర ఓబుల్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి ,శీర్ల బాలయ్య తదితరుల పాల్గొన్నారు.

డాంఖాన్‌పల్లె వైసీపీ నాయకులు చేరిక..: మండలంలోని డాంఖాన్‌పల్లె కు చెందిన వైసీపీ నాయకులు ఇరగంరెడ్డి పెద్ద నాగిరెడ్డి,ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి,రామచంద్రారెడ్డి,అంకిరెడ్డి,శివారెడ్డి వారి అనుచరవర్గం 30 కుటుంబాలుఅభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ముద్దిరెడ్డిపల్లె వైసీపీ నాయకులు పుట్టా సమక్షంలో ప్రొద్దుటూరు పార్టీ కార్యాలయంలో టీడీపీలో చేరారు. వారిలో కోటి వెంకటసుబ్బారెడ్డి, సుబ్బి రెడ్డి,గోపు పెద్దకొండయ్య వారి అనుచరవర్గం 20 కుటుంబాలు ఉన్నారు.

ఆక్రమించిన దళితుల భూములన్నీ పంచిపెడతాం..: నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో పాటు కొందరు వైసీపీ గూండాలు దళితుల భూముల్ని ఆక్రమించారని,మన ప్రభుత్వం రాగానే వాటిని దళితులకు అర్హులైనవారికి పంచిపెడతామని మైదుకూరు కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు.బుధవారం జీవీసత్రం ప్రచారంలో పుట్టాను కలిసేందుకు ప్రజలు భారీసంఖ్యంలో హాజరైయ్యారు. కార్యక్రమంలో నేట్లపల్లి మల్లికార్జున్ యాదవ్,భీమయ్య, సలీంబాష,కొండపల్లి ఉమాకాంత్ పాల్గొన్నారు.

ఖాజీపేట..: ఉమ్మడి మేనిఫెస్టోతోనే అందరికీ మేలు జరుగుతుందని టీడీపీ నాయకురాలు దుగ్గిరెడ్డి సరళ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కూనవారిపల్లెలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించగా అలాగే ఆంజనే యకొట్టాలులో పుట్టా వెంకటస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, లక్ష్మీదేవి, మామిళ్ల క్రిష్ణారెడ్డి, ఆర్.సుబ్బిరెడ్డి, గంగినాయుడు, జానకీరాం, గోసుల యల్లారెడ్డి, గుమ్మానాగప్రతాప్‌రెడ్డి, రమేష్‌నాయుడు, బాలక్రిష్ణారెడ్డి, కూన చిన్నారెడ్డి, రెడ్డేరి సుబ్బిరెడ్డి, సిద్దారం కదిరుల్లా, కేకే బ్రదర్స్, పిచ్చినాయుడు, రామసుబ్బయ్య, ఆదినారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, బొర్రా శివరామిరెడ్డి, ములపాకు నాగేశ్వరరెడ్డి (ఎంసీ), తదితరులు పాల్గొన్నారు.




మైదుకూరు... జీవి సత్రం ప్రచారంలో హాజరైన పుట్టా అభిమానులు, మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్

అంజనేయకొట్టాలులో టీడీపీలో 50 కుటుంబాలు చేరిక..: మండల పరిధిలోని అంజనేయకొట్టాలులో రామలింగారెడ్డి, ఆవుల వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో బాలుడు, వెంకటసుబ్బారెడ్డి, ఈశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, గ్యాస్ నాగిరెడ్డి, గోవిందు, నరసింహయాదవ్, ప్రసాద్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి అనుచర వర్గం టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో దాదాపు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, లక్ష్మీదేవి, గోవిందురెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఫరూక్, జిలానీ, పిచ్చినాయుడు, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

చాపాడు..: మండలంలోని కుచ్చుపాప, భద్రిపల్లె దళితవాడలో వైసీపీకి చెందిన 35 కుటుంబాలవారు టీడీపీలో చేరాయి. మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరినవారిలో డేవిడ్, రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, భద్రయ్య, సుధాకర్, ఇంకా 30 కుటుంబాలవారు ఉన్నారు.

బ్రహ్మంగారిమఠం..: బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని గంగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పోలు లక్ష్మీరెడ్డి, పోలు శివరామిరెడ్డి, పోలు రామసుబ్బారెడ్డి, పోలు నారాయణరెడ్డితో పాటు మరికొన్ని కుటుంబాలు పుట్టా సుధాకర్‌యాదవ్ సోదరుడు పుట్టాఆనంద్ యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం గంగిరెడ్డిపల్లె సీపీఎం కాలనీ, దివ్యాంగుల కాలనీ, కక్కయ్యనగర్ గ్రామాల్లో ఇంటింట ప్రచారం చేపట్టారు.సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డిశ్రీనివాసులరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, సురేంద్రయాదవ్, వెంగల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో టీడీపీ జెండాను ఎగరనీయకుండా చేయడం

రాచమల్లు తరంకాదు

● వరదరాజులరెడ్డి, లింగారెడ్డి



వరదరాజులరెడ్డి లింగారెడ్డి కలుసుకున్న దృశ్యం

ప్రొద్దుటూరు ,మే 8 : ప్రొద్దుటూరులో టీడీపీ జెండాను ఎగురనీయకుండా చేయడం రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తరం కాదని అతని అహంకారానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వరదరాజులరెడ్డి తన శిష్యుడైన టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు లింగారెడ్డి ఇంటికి వెళ్ళి స్వయంగా కలిశారు. మే 13 జరిగే ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపునకు సహకరించాలని లింగారెడ్డిని కోరారు. లింగారెడ్డి మాట్లాడుతూ పరిస్థితుల ప్రభావంతో నాయకులు మారవచ్చన్నారు. కానీ పార్టీని నమ్ముకుని వుండే కార్యకర్తలు ముఖ్యమన్నారు. వరదరాజులరెడ్డి మాట్లాడుతూ పార్టీని అందరం కలిసి గెలిపించుకోవాల్సిన అవసరం వుందన్నారు. సమావేశం లో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పాణ్యం సావిత్రమ్మ, వీఎస్ ముక్తియార్, కామిశెట్టి బాబు, జబీవుల్లా, సర్పంచ్‌కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వంగనూరు మురళీధర్‌రెడ్డి,ఆనంద్ , చెమికల పురుషోత్తం రెడ్డిపాల్గొన్నారు.

రాచమల్లు ఇచ్చే ప్రతి నోటుకు నందం సుబ్బయ్య రక్తపు మరకలు వుంటాయి

●మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా



ప్రొద్దుటూరు , మే 8 : రాచమల్లు ఇచ్చే ప్రతినోటుకు నందం సుబ్బయ్య రక్తపు మరకలు వుంటాయని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబీవుల్లా సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఒన్‌టౌన్ సర్కిల్లోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాచమల్లు అక్రమాలు అవినీతి ఇసుక భూదందాలను ప్రశ్నించినందుకు బీసీనేత నందం సుబ్బయ్యను అతి కిరాతకంగా అందరూ చూస్తుండగా నరికి చంపారన్నారు. ఆఖరికి వైసీపీలోని బీసీ యాదవ కులస్థుడైన రమేష్ యాదవ్‌తో మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలకు 11 కోట్లు డబ్బుపెట్టించుకుని అతన్ని నేడు ఊర్లోనే లేకుండా చేశారన్నారు. వైసీపీకి రెడ్లు, ముస్లింలు, క్రిస్టియన్లు ఓటు బ్యాంకుఅన్నారు. చౌటపల్లెలో క్రిస్టియన్ ఆస్తులను చర్చి భూములను కబ్జాచేసి వారికి పది పరకా ఇచ్చి నోర్లు మూయించారన్నారు. ఆఖరికి దర్గా చెట్టును కూడా దౌర్జన్యంగా కూలగొట్టారన్నారు. రెడ్ల సామా జిక వర్గంలో శివచంద్రారెడ్డిని, మురళీధర్‌రెడ్డి,జయలింగారెడ్డి, రాజేశ్వరరెడ్డి, కందుల మునిరెడ్డి తదితరులను ఇబ్బందులు పెట్టారన్నారు. ఆర్యవైశ్యుల బంగారు దుకాణాలపై ఎన్నడూ జరగని రీతిలో దాడులు జరిగాయన్నారు. ఇలా ప్రతి సామాజిక వర్గాలపై దౌర్జన్య కాండ సాగించి రాచమల్లు మళ్ళీ ఎమ్మెల్యే కావడానికి 3వేలనుంచి 5 వేలుఅయినా ఓటుకు ఇస్తాడన్నారు. ప్రొద్దుటూరులో టీడీపీ జెండాను ఎగుర నీయనని చాలెంజ్ చేసిన రాచమల్లును ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు పాల్గొన్నారు.



కామనూరు నక్కల దిన్నె ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి

రాజకీయాల్లో ప్రజాఅభిమానం సంపాదించా..: తాను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజాసేవ చేస్తూ వారి అభిమానం చూరగొనేందుకు వచ్చానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కామనూరు,నక్కలదిన్నె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .కారయక్రమంలో కామనూరు సర్పంచ్ షేక్ షమీమ్,ఉపసర్పంచ్ ముకుంద శివనాగిరెడ్డి మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి వరప్రసాద్ మాజీ ఎంపీటీసీ సూరి అశ్వత్థరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి వరదగూటికి వలసల పర్వం..: ప్రొద్దుటూరులో వైసీపీ నుంచి వరదగూటికి వలసల పర్వం ఆగటం లేదు. బుధవారం శ్రీనివాసనగర్‌లో మధుసూదన్ ఆధ్వర్యం లో 20 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు చేరారు. సంజీవనగర్‌లో ఎర్రగుడి చంద్రబాబు ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలు చేరారు.వీరందరికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఘంటశాల వెంకటేశ్వర్లు, అనిల్ తదితరులుపాల్గొన్నారు.

రాచమల్లును ఓడించండి..: అక్రమార్జనే లక్ష్యంగా రాజకీయాలు నడిపే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని ఓడించాలని టీడీపీ అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చౌడూరు, రామాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోడేల బాబుల్‌రెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, చౌడూరు వీరనారాయణరెడ్డి ఏరాసి రవిశంకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, వెంకట శివారెడ్డి, జీవన్‌రెడ్డి, గంగాధర్, శేఖర్, సుబ్బారెడ్డి ఖాసీం వల్లి, చిన్న కొండలు, రామాపురం బోనం గురివిరెడ్డి, జకరయ్య,ఏసోబు,ఏసురత్నం, ప్రదీప్, సురేంద్ర,ఇమ్మానియేలు పాల్గొన్నారు,



ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి, నారాయణరెడ్డి

మోదీతోనే దేశానికి భద్రత..పసిడి భవిత

● కడప పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి



వేదికపై ప్రధాని మోదీతో కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి



కమలాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భూపేశ్‌రెడ్డి, పక్కన ఇరగంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

కడప, మే 8 (ఆంధ్రజ్యోతి): మోదీ ప్రధాన మంత్రిగా ఉండడం వల్లే ఈరోజు దేశ జనాభా ప్రశాంతంగా నిద్రపోతోందని కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం కలికిరి ఎన్డీయే కూటమి భారీ బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. కడప నుంచి పోటీచేస్తున్న ఎన్డీయే కూటమి అభ్యర్థులను వేదికపైకి పిలిపించారు. ఈ సందర్భంగా భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ దేశానికి ఎలా రక్షణో, చంద్రబాబు రాష్ట్రానికి ఎలా రక్షణో వివరించారు. మోదీ హయాంలో శత్రుదేశాల తీవ్రవాదాన్ని తుదముట్టించారు. శత్రుమూకలు దేశం అంటే భయపడే విధంగా చేశారన్నారు. ఇక చంద్రబాబునాయుడు తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటారన్నారు. ప్రపంచంలో ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారంటే దానికి చంద్రబాబునాయుడే కారణమన్నారు. విభజిత రాష్ట్రాన్ని చంద్రబాబు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అయితే జగన్ భ్రష్టు పట్టించారన్నారు. జగన్ పాలనలో భూ మాఫియ, ఇసుక, మద్యం, సెటిల్‌మెంట్ మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ఏపీ బాగుపడాలన్నా, దేశం సురక్షితంగా ఉండాలన్నా మళ్లీ మోదీ ప్రధాని, చంద్రబాబు సీఎం కావాలన్నారు. కాగా భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని మోదీ కోరారు.

అవినాశ్‌కు ఓటు వేయమని అడిగే దమ్ము వైసీపీకి ఉందా

డాక్టర్ వైఎస్ సునీతారెడ్డి

రాజుపాలెం, మే 8 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అవినాశ్‌రెడ్డికి ఓటు వేయమని అడగలేని పరిస్థితుల్లో వైసీపీ ఉందని డాక్టర్ సునీతారెడ్డి అన్నారు. బుధవారం రాజుపాలెం మడలంలోని టంగుటూరు, తొండలదిన్నె, రాజుపాలెం తదితర గ్రామాల్లోకాంగ్రెస్ తరపున సునీతారెడ్డి రోడ్‌షో నిర్వహిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో భారతిరెడ్డి ప్రచారం నిర్వహిస్తోందన్నారు. వైఎస్‌అవినాశ్ పేరు చెబితే ఓట్లు పడవని వైసీపీకి ఓటు వేయమని అడగలేని పరిస్థితి నెలకొందని ఆమె అన్నారు. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్‌రెడ్డి త్వరలో జైలుకు వెళతారని అలాంటి వ్యక్తిని ఎంపీగా ఎలాఎన్నుకుంటారని ప్రజలు ఆలోచించాలన్నారు. న్యాయం ఎక్కడ ఉందో ఆలోచించాలని ప్రజలకు తెలిపారు. వైఎస్ బిడ్డ షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నజీర్‌అహ్మద్‌ను కాంగ్రెస్‌కు ఓట్లు వేసిఅఖండ మెజార్టీ తో గెలిపించాలనిఆమెప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నజీర్‌అహ్మద్, సీపీయం టౌన్ కార్యదర్శి సత్యనారాయణ, ప్రొద్దుటూరు కార్యదర్శి విశ్వనాధ్, ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్, రషీద్,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో భారీ వర్షం



జమ్మలమడుగు, మే 8: జమ్మలమడుగులో మంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రెండు నెలలుగా అత్యధిక ఉష్ణోగ్రతల వలన ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు. రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి వేసవి తాపం నుంచి కాస్త ఊరటనిచ్చింది. దీంతో జమ్మలమడుగు పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీ ఆవరణలో మోకాళ్లలోతు వర్షపునీరు నిలిచింది. డ్రైనేజీ కాలువలు నిండి రోడ్డుపైకి మురుగు నీరు చేరింది. అలాగే ఎల్ఎంసీ కాంపౌండ్‌లో ప్రొద్దుటూరు రోడ్డులోని ఖాళీ ప్లాట్లలో, మోరగుడిలోని డ్రైనేజీ కాలువలు, వర్షపునీటితో నిండాయి.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతంపాడాలి




బద్వేలులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, పోరుమామిళ్ల... తిరువెంగలాపురంలో విజయమ్మ సమక్షంలో టీడీపీలో చేరిన వారు

బద్వేలుటౌన్ మే 8 : వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మిద్దెలపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటుతోనే బుద్ధిచెప్పి వైసీపీ పాలనకు చరమగీతంపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం, విజయ్, వెంగల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేంద్ర, మురళీ, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, అశోక్‌రాజు, మస్తాన్‌బాబు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి..: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. బుధవారం పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో వైసీపీని వీడి 10కుటుంబాలవారు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీపట్టణఅధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, అశోక్ కుమార్‌రాజు,ఫణీంద్రారెడ్డి, రమణారెడ్డి, బలరామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమపాలనే కూటమి లక్ష్యం..: గత వైసీపీ ఐదేండ్లపాలనలో అన్నివర్గాల ప్రజలు అన్నిరంగాల్లో నష్టపోయారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోశన్న, టీడీపీ బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు రాగిమాను ప్రతాప్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కమలంగుర్తుపై ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు తుడిమెల్ల వెంకటసుబ్బయ్య, సురేష్, మురళీ, ప్రతాప్‌కుమార్, దద్దం వెంకటేశ్వర్లు, విజయ్, మస్తాన్‌బాబు పాల్గొన్నారు.

బద్వేలు..: మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధిలో బుధవారం , బీజేపీ, టీడీపీ, జనసేన నేతలు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జారోశన్న కమలం గుర్తుపై, కడప పార్లమెంటు ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి భూపేష్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి,విజయ్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రామక్రిష్ణ, బాలరసింహులు,మురళి, కొంకుల రవి, అశోక్‌రాజు తదితరులు పాల్గొన్నారు

చింతలచెరువులో..: మండలంలోని చింతలచెరువు పంచాయతీ పరిధిలోని బయనపల్లె గ్రామంలో బుధవారం టీడీపీ కూటమి అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, మధు, నాగసుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పెంచలరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: చంద్రబాబును మళ్లీ సీఎంగా జనం చూడాలను కుంటున్నారని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. బుధవారం మండలంలో గానుగపెంట పంచాయతీ పరిధిలోని కొట్టాలపల్లెలో 50 కుటుంబాల వారు టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు. కార్యక్రమంలో మున్సిపాలిటి మండల అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి,సింగర య్య, నాయబ్‌రసూల్, చల్లాశ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే రజాసాహెబ్‌పేట పంచాయతీపరిధిలోని తిరువెంగలాపురంలో విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోకలనాగిరెడ్డి, రాజారెడ్డి, భూపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బాల మల్లేశ్వర్‌రెడ్డి, మేకల బాలయ్య, బాలగురయ్యతో పాటు 33 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అలాగే క్రిష్ణంపల్లెలో కొండా రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు భూపాల్‌రెడ్డి,నగరి భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ హబీబున్నీసా, బీజేపీఅభ్యర్థి రోశన్న సతీమణి అరుణమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. అలాగే బొజ్జ రోశన్న గెలుపు కోసం ఆయన సతీమణి బొజ్జ అరుణమ్మ తిరువెంగలాపురంలో ఇంటింటి ప్రచారం చేసి సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా రోశనన్న, ఎంపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు.

కాశినాయన..: మిద్దెల, పాపిరెడ్డిపల్లె గ్రామాల్లో బుధవారం వైసీపీ నుండి టీడీపీలోకి 30 కుటుంబాలు చేరాయని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి తెలిపారు.ఆమేరకు మాజీ ఎమ్మెల్యే కే.విజయమ్మ అధ్యక్షతన మిద్దెలలో ఆధ్వర్యంలో 15 కుటుంబాలను, పాపిరెడ్డిపల్లెలో 15 కుబుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రాజారెడ్డి, టీడీపీ నాయకులు కే.దుగ్గిరెడ్డి, ముడమాల రమణారెడ్డి,హోండా రవీంద్రారెడ్డి, బి.నరసింహారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకట్రామిరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కోడూరు..: మండల పరిధిలోని మున్నెల్లి గ్రామ పంచాయతీలో బుధవారం ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలంటూ మండల టీడీపీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటంటి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఓ.రమణారెడ్డి, గోడి రమణారెడ్డి, దుగ్గిరెడ్డి, బాలిరెడ్డి, రాఘవరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పవన్, రామ్మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, సతీష్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.



బద్వేలులోఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రోశన్న రితేశ్‌కుమార్‌రెడ్డి



బికోడూరులో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న ఉమ్మడి అభ్యర్థి రోశన్న

ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతా : కమలమ్మ

పోరుమామిళ్ల, మే 8 : తన ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ అన్నారు. బుధవారం ఆమె స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ నాయకులు తనపై వత్తిడి తెచ్చి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలన్నారని తమకంటూ సిద్ధాంతాలు ఉన్నాయని, టీడీపీలో చేరే ఉద్దేశ్యం తనకు లేదని తెలిపామన్నారు. చంద్రబాబును మర్యాదపూర్వకంగా మాత్రమే కలవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ తనకు మంచి గుర్తింపు ఇచ్చిందని ఆ పార్టీని విడిచే ప్రసక్తి లేదన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం కాంగ్రెస్‌లోనే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలసపాడు చెందిన బీజేపీ నాయకులు కాశయ్య కాంగ్రెస్‌లో చేరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడింది

బి.కోడూరు, మే 8 : జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని పీసీసీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటరు తులసిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దంతెలపల్లె, రెడ్డిపల్లెవారిపల్లె, విజయనగర్‌కాలనీ,శిరిగిరిపల్లె, గోవిందాయపల్లె, గుంతపల్లె గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి హస్తం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌డీ విజయజ్యోతి, ఎంపీ అభ్యర్థి షర్మిలాకు ఓట్లువేసిగెలిపించాలని ఆయన అన్నారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గురయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్‌లో రాచమల్లు ముడుపుల బాగోతం బహిర్గతం

వైసీపీ నాయకుడు దాదాపీర్ మాట్లాడిన వీడియో వైరల్

ప్రొద్దుటూరు , మే 8 : అనిబిసెంటు మున్సిపల్ హైస్కూలు క్రీడామైదానంలో నిర్మించిన తాత్కాలిక కూరగాయల మార్కెట్‌లో వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ముడుపుల బాగోతం బహిర్గతమైంది.ఇందుకు సంబంధించి బుధవారం మార్కెట్ అసోసియేషన్ నాయకుడు ఎమ్మెల్యే అనుచరుడు అయిన దాదాపీర్ మాట్లాడిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఈ వీడియోలో దాదాపీర్ మొత్తం 16 రూములకు సంబంధించి ఒక్కొక్క రూముకు రూ. 4,50,000 వంతున 72 లక్షలు ఎమ్మెల్యే రాచమల్లుకు అందజేసినట్లు వెల్లడించారు. ఈ మొత్తాన్ని దాదాపీర్ తన ఇంట్లో డిన్నర్ పెట్టి అందజేసినట్లు చెప్పారు.

విద్యుత్తు షాక్‌తో మూడు గేదెలు మృతి



ఖాజీపేటలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో మృతిచెందిన గేదెలు



అట్లూరులో గాలివానతో నేలకొరిగిన చీనీ చెట్లు

ఖాజీపేట, మే 8: గత రాత్రి అకాల వర్షం రావడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కింది భాగాన ఏర్పాటు చేయడంతో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కావడంతో మూడు గేదెలు మృతిచెందాయి. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గట్టిబోయిన ఏడుకొండలు గేదెలు మేతకోసం పంటపొలాల్లోకి తోలుకెళ్లాడు. అయితే కొత్తపేట శ్మశానం దగ్గర గేదెలకు అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడంతో పాటు రాత్రి కురిసిన వానకు భూమి తడి ఉండడంతో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ జరిగి మూడు గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు రూ.2 లక్షలకు పైగా ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని వారు అన్నారు.

పోరుమామిళ్ల: పిడుగుపాటుకు 9 గొర్రెలు మృతి చెందాయని వాటి యజమాని రమణయ్య ఆవేదన చెందారు. పోరుమామిళ్ల మండలంలో చిన్నాయపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన ఉరుములు మెరుపులకు పిడుగుపాటుకు 9 గొర్రెలు మృతి చెందాయని ప్రభుత్వం తనను ఆదుకోవాలని పేర్కొన్నారు.

కాశినాయన: బసనపల్లె, కోడిగుడ్లపాడు, సావి శెట్టిపల్లె తదితర గ్రామాల పరిధిలో మంగళ వారం రాత్రి కురిసిన గాలివానకు 163 హెక్టార్లలో అరటి తోటలు దెబ్బతిన్నట్లు ఉద్యానశాఖ అధికారి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఆ మేరకు జిల్లా అధికారులకు ప్రాథమిక నివేదిక పంపా మన్నారు. దాదాపు 208 మంది రైతులకు చెంది న పంటలు నష్టం జరిగినట్లు సమాచారం అందిందన్నారు. గురువారం నుంచి క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేది కను తయారు చేస్తామన్నారు.

అట్లూరు: మండలంలో మంగళవారం గాలివాన బీభత్సానికి రెడ్డిపల్లె, కొండూరులోని చీనీ రైతులకు అపార నష్టం జరిగింది. 600 చెట్లు నేలమట్టమయ్యాయని లక్షల్లో నష్టపోయామంటూ రైతులు పేర్కొన్నారు. కొండూరులో సాగు చేసిన రైతులు శివారెడ్డి, రాధమ్మలు నష్టపోయామన్నారు. అలాగే అట్లూరు క్రాస్ రోడ్డులో గంగిరెడ్డి ఇల్లు రేకుల పైకప్పు గాలికి ఎగిరిపోయింది. దీంతో బాధితుల అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లెలో పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలు

హంతకులకు ఓటేస్తే సర్వనాశనం : రోడ్‌షోలో ఆది



చిలమకూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి

ఎర్రగుంట్ల, మే 8: హంతకులకు ఓటేస్తే రాష్ట్రం సర్వనాశనమౌతుందని ఎన్డీయే జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పాలకపక్షంపై విరుచుకుపడ్డారు. బుధవారం ఎర్రగుంట్ల మండలంలో కడప ఎంపీ అభ్యర్థి సి.భూపేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి రోడ్‌షో నిర్వహించారు. రాత్రి ఎర్రగుంట్ల నాలుగురోడ్ల కూడలిలో జరిగిన సభలో ఆది మాట్లాడుతూ స్థానిక ఎంపీ అవినాశ్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఇది బందిపోటు పాలన అంటూ ధ్వజమెత్తారు. హంతకుడైన అవినాశ్‌రెడ్డికి ఓటేస్తారా... బుల్లెట్ లాంటి, భూపేశ్‌రెడ్డికి ఓటేస్తారా అని ప్రజలను అడిగారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా భూపేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఫ్యాక్టరీలలో కమీషన్లు : భూపేశ్‌రెడ్డి

ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సుధీర్‌రెడ్డి దోచుకుని దాచుకున్నాడని, ఫ్యాక్టరీల వారితో కమీషన్లు పెట్టుకుని ప్రజలను మోసం చేశాడని టీడీపీ ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డి ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల మండలంలోని చిలమకూరు, కర్ఫ్యుకుంటపల్లె, దండుపల్లె, వలసపల్లె, తుమ్మలపల్లె, పెద్దనపాడు, వైకోడూరు, సుంకేసుల, తిప్పలూరు, ఎర్రగుంట్లలోని మహేశ్వరనగర్, వేంపల్లిరోడ్డు, నాలుగురోడ్లు, ముద్దనూరు రోడ్డు, దొండపాడు తదితర ప్రాంతాల్లో సాగిన రోడ్‌షోలకు మంచి స్పందన లభించింది. కార్యకర్తల్లో నూతనోత్సాహం లభించింది.

కొండాపురం: ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సమక్షంలో కొండాపురం ఎంపీటీసీ సుకన్యతో సహా బుజ్జి, నాగరాజు, కృష్ణయ్య తదితర 50 కుటుంబాలు వైసీపీ నుంచి ఎన్డీయే కూటమిలో చేరారు. జమ్మలమడుగు జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ నాగార్జున, మండల బీజేపీ ఇన్‌చార్జి శివనారాయణరెడ్డి సమక్షంలో రాజేష్, కళ్యాణ్, పవన్‌కళ్యాణ్, శ్రీనాథ్, వంశీ, నాగార్జున తదితరులు కూటమిలో చేరారు.

భూపేశ్, ఆదిలను గెలిపించండి

రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కోరారు. కొండాపురం మండలంలోని పొట్టిపాడు, చిన్నపల్లె గ్రామాల్లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా తాళ్లప్రొద్దుటూరులో మండల బీజేపీ ఇన్‌చార్జి దేవగుడి శివనారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కమలం గుర్తుకు, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్డీయే కూటమి నాయకుడు డాక్టర్ రాజేష్‌రెడ్డి అభ్యర్థించారు. మంగళవారం రాత్రి జమ్మలమడుగు పట్టణంలోని ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సమక్షంలో గడ్డవీధిలో ముస్లిం మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్‌రఫీ కండువా కప్పుకున్నారు. అలాగే నాలుగో వార్డులో వంగల నాగేంద్రయాదవ్ ఎన్డీయే కూటమిలోకి చేరారు. వారికి ఆదినారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే బుధవారం డాక్టర్ రాజేశ్‌రెడ్డి సమక్షంలో 4వ వార్డులో 30 కుటుంబాలు పార్టీలో చేరారు. అనంతరం వంగల నాగేంద్రయాదవ్ మెయిన్‌బజార్‌లో ప్రచారం చేసి ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డిలకు ఓటు వేయాలని ఆయన కోరారు.

ముద్దనూరు: ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని బుధవారం బీజేపీ నాయకుడు గుణవంత్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీకాంతమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కమలం గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని, సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే పెనికెలపాడులో.. ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డికి ఓటువేయాలని నమూనా ఈవీఎం ద్వారా డీసీసీబీ మాజీ చైర్మన్ కాటమయ్య ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు.

గాలివాన బీభత్సం

● నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

● రూ.2 లక్షలు ఆస్తినష్టం



కోట వద్ద నేలకొరిగిన భారీ వృక్షం

వల్లూరు, మే 8: మంగళవారం రాత్రి పెనుగాలుల బీభత్సానికి, గాలివాన ధాటికి చెట్లు నేలకొరిగాయి. 40 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో దాదాపు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఏఈ తెలిపారు. మండల కేంద్రమైన వల్లూరు బీసీకాలనీలో ఉన్న కోటా వద్ద వేపచెట్టు నేలకొరిగి కోట గోడ రాళ్లు పడిపోయాయి. వల్లూరు ఇతిహాసానికి , చరిత్రకు, గత రాజుల వైభవానికి ఈ కోట గుర్తుగా ఉండేదని తెలిపారు. ఇది పడిపోవడంతో అక్కడున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తానికి గాలివాన రావడంతో కొంత మేర ఉపశమనం కలిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం

● జిల్లా విద్యుత్‌శాఖ అధికారి రమణ

కడప(నాగరాజుపేట), మే 8: విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ అన్నారు. బుధవారం కడపలోని తన చాంబరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రతిఒక్కరూ విధిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈదురు గాలులు, వర్షాల వల్ల తెగిపడిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండి సంబంధిత అధికారులకు కానీ లేదా దగ్గరిని ఉప కేంద్రాల్లో ఉండే సిబ్బందికి తెలపాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు టోల్‌ఫ్రీ నెంబరు 1912ను ఉపయోగించాలన్నారు. మూగజీవాలు పొలాల్లో తెగిపడిన విద్యుత్ వైర్లను తాకనీయకుండా వాటి యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయన్నారు. పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కొంతస్థలం కేటాయించుకుని వాటి వద్దకు ఎవరూ వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల కింద బోరు వేయరాదన్నారు. ప్రతి ఇంటికీ విధిగా ఎర్తింగ్ చేయించుకోవడం వల్ల విద్యుత్ పరికరాల వల్ల కలిగే విద్యుత్ షాక్‌లను అరికట్టవచ్చన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టడంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పులివెందుల సీఐపై చర్యలు తీసుకోండి

● ఎన్నికల అధికారికి దస్తగిరి ఫిర్యాదు

పులివెందుల, మే 8: పులివెందుల సీఐ శంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వైఎస్ వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి కోరారు. ఈ మేరకు బుధవారం పులివెందుల ఎన్నికల అధికారి వెంకటేశులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ తాను పులివెందుల నియోజకవర్గం నుంచి జై భీమ్‌రావు పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నానన్నారు. ఎన్నికల అధికారుల నుంచి అనుమతి పొంది ప్రచార వాహనం తిప్పుతున్నా అన్నారు. వైసీపీ నాయకులు తన ప్రచార వాహనంపై ఈ నెల5వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో గాంధీసర్కిల్ వద్ద వైసీపీ రౌడీలతో, గుండాలతో ఇటుకలతో, రాళ్లతో, కర్రలతో దాడి చేసి మా డ్రైవర్‌ను చంపుతామని బెదిరించారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసే లోపే పులివెందుల సీఐ శంకర్‌రెడ్డి తనకు ఫోన్ చేశారన్నారు. నీ ప్రచార వాహనంపై వాటర్ ప్యాకెట్లతో దాడి చేశారని చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. అనంతరం తాను విషయం తెలుసుకున్నా అన్నారు. సీఐ వైసీపీ గుండాలను వెనుకేసుకొస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. తాను వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా ఉన్నా అన్నారు. సీఐ శంకర్‌రెడ్డి, మరికొందరు వైసీపీ నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. తనకు ప్రాణ రక్షణ కల్పించి, సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రేపు ఐపీఎల్ క్రీడాకారుల ఓపెన్ సెలక్షన్స్

కడప(స్పోర్ట్స్) మే 8: నగర రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం నెట్స్‌లో ఈనెల 10న ఐపీఎల్ 2024 సీజన్-3 మ్యాచ్‌లలో పాల్గొనే క్రీడాకారుల ఓపెన్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, సౌత్‌జోన్ కన్వీనర్ అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు. ఈ ఎంపికల్లో అర్హత, ఆసక్తిగల కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. కాగా ఈ నెల 9న సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వుంటుందని, ఇందులో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 18 సంవత్సరాలు పైబడి వుండాలన్నారు.

జాతీయ ఫారెస్ట్ సర్వీస్ ఫలితాల్లో

నందలూరు వాసికి 52వ ర్యాంకు



కృష్ణ శ్రీవాస్తవ్

నందలూరు, మే 8: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) బుధవారం విడుదల చేసిన భారతీయ ఫారెస్ట్ సర్వీసెస్ ఫలితాల్లో గొబ్బిళ్ల కృష్ణశ్రీవాస్తవ్ 52వ ర్యాంకు సాధించి నందలూరు కీర్తిప్రతిష్టలను మరోసారి పెంపొందించాడు. ఇటీవల విడుదలైన ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో 444వ ర్యాంకు సాధించారు. కృష్ణశ్రీ వాస్తవ్ 2023లో గ్రూప్-1 పరీక్షల్లో విజయం సాధించి రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటల్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. ఈయన సోదరి గొబ్బిళ్ల విద్యాధరి ప్రస్తుతం కందుకూరు సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి తల్లి గొబ్బిళ్ల సుజాతమ్మ 3 దశాబ్దాలకు పైగా విద్యారంగంలో సేవలు అందించారు. గతంలో సోదరి విద్యాధరి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ 2 సాధించడం గమనార్హం. ప్రస్తుతం తమ్ముడు కూడా అదే బాటలో అటూ యూపీఎస్సీ సివిల్స్ 444తో పాటు ఇటు ఫారెస్ట్ సర్వీస్‌లో 52 సాధించి అక్కకు తగ్గ తమ్ముడిగా నిలిచి తల్లికి ఎంతో ఆనందాన్నిచ్చారు. జాతీయ స్థాయి ఫారెస్ట్ సర్వీస్ ఫలితాల్లో రాణించడంతో కుటుంబంతో పాటు గొల్లపల్లెలో సంబరాలు జరుపుకున్నారు.

మద్యం దుకాణాల్లో ఎటువంటి కల్తీలు లేవు

● ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహేశ్‌కుమార్

కడప (క్రైం), మే 8: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించే మద్యం.. కల్తీలు లేవని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ఏపీఎస్ బీసీఎల్ వారిచే అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మద్యాన్ని మాత్రమే విక్రయిస్తున్నట్లు కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహేశ్‌కుమార్ అన్నారు. మద్యం దుకాణాల్లో విక్రయాలు 2022-23, 23 - 24 సంవత్సరాలలో విక్రయాలు గణాంకాలు తగ్గాయని, అయితే ఈ మద్యాన్ని వైజాగ్, కాకినాడ గుంటూరు, కర్నూలు, చిత్తూరు పట్టణాల్లో నెలకొల్పిన ల్యాబోరేటరీల్లో క్షుణ్ణంగా పరీక్షలు జరిగిన తర్వాతే డిపోలకు చేరుతాయని మద్యంపై వస్తున్న పుకార్లను నమ్మవద్దన్నారు.

డబ్బులు పంచుతున్న

మున్సిపల్ కౌన్సిలర్‌పై కేసు నమోదు

● రూ. 8,66,500 నగదు స్వాధీనం

మదనపల్లె అర్బన్, మే 8: స్థానిక మున్సిపల్ పరిధిలోని నీరుగట్టువారిపల్లెలో చౌడేశ్వరీనగర్‌లో మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్ మండపల్లె వెంకటరమణ బుధవారం ఉదయం ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించి కూన్సిలర్‌పై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ యువరాజు తెలిపారు. ఓటర్లకు డబ్బులు పంచుతున్న నలుగురిని ఎఫ్ఎస్‌టీ అధికారిణి శ్రావణి అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 8,66,500 స్వాధీనం చేసుకుని ఆ మొత్తాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించామన్నారు. వైసీపీ కౌన్సిలర్ వెంకటరమణతోపాటు డబ్బు లతోపాటు స్లిప్పులు పంచుతున్న చెన్నకేశవ, సహదేవ, చంద్రమోహన్‌కు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పోలీసుల వివరాల మేరకు తన వార్డులో ఫ్యాన్‌గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లకు డబ్బు తాయిలాల రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి జీవిత ఖైదీ మృతి



మృతిచెందిన రంగయ్య (ఫైల్)

కడప(క్రైం), మే 8: కడప కేంద్ర కారాగారంలో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న ఉప్పర రంగయ్య ఆలియాస్ పూజారి (48) (సీటీ నెం.7925) బుధవారం ఉదయం డెయిరీ షెడ్డుపై కూలిన చెట్టుకొమ్మలు తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. రిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రిమ్స్ ఏఎస్ఐ యోగేంద్ర వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా ఆగలి మండలం హనుమాన్‌పల్లెకు చెందిన ఉప్పర రంగయ్య అలియాస్ పూజారి 2019 ఫిబ్రవరి 2 నుంచి హత్య కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్నాడు. ఇతని ప్రవర్తన బట్టి సెమీ ఓపెన్ ఎయిర్ జైలు ఖైదీ బృందంలో ఉన్నాడు.. మిగతా ఖైదీలతో కలిసి పాల డెయిరీ, గార్డెనింగ్ పనులకు వెళ్లేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కేంద్ర కారాగార ఆవరణంలోని డెయిరీ షెడ్డుపై పెద్దచెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. ఈ కొమ్మలు తొలగించేందుకు బుధవారం రంగయ్య చెట్టుపైకి ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి రేకు మీద మోపడంతో రేకు విరిగి అతను కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.. జైలు సూపరింటెండెంట్ ఐఎస్‌హెచ్ ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తున్న ఐదుగురిపై కేసు

కడప(క్రైం), మే 8: వైసీపీ నేతల ఆదేశాల మేరకు అధికార పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు బుధవారం కడప నగరంలోని ఓం శాంతినగర్‌లో ఓటర్లకు డబ్బులు పంచుతుండగా చిన్నచౌకు పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఓటర్ల లిస్టుతో పాటు రూ.91,500 నగదు సీజ్ చేశారు. డబ్బులు పంచుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.